నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
శుక్రవారం | ఏప్రిల్ 04.2025 | www.navatelangana.com

విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేట మండలంలోని 33/11కొల్లూరు సబ్ స్టేషను వినియోగదారులకు తెలియజేయడమేమనగా నేడు కొల్లూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ లో కొత్త పవర్ ట్రాన్స్‌పార్మార్ బిగించుట కొరకు విద్యుత్ మరమ్మ తులు ఉన్నందున ఉదయం 09.30 నుండి సాయంత్రం 04:30 వరకు విద్యుత్ అంతరాయం కలుగును.కావున కొల్లూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉండే గ్రామాలు 09:30 నుండి 01:00వరకూ కొల్లూర్ ఆగిరాల ఫీడర్,నవాబుపేట ఫీడర్ 3-ఫేస్ ఉండును. అలాగే 01:00 నుండి 04:30వరకు అంతరాయం ఉంటుంది అని చౌడూర్ ఫీడర్, ఆగిరల్ ఫీడర్, దేప్పల్లి ఫీడర్ 3-ఫేస్ ఉండును కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని, వరంగల్ జిల్లాలో మామూలు సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆద్యుడయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను విడిచిపెట్టి ఆయన ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర జెడ్పి సీఈఓ వెంకటరెడ్డి, జిల్లా అధికారులు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు భూమి కేటాయించాలి



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్ కి భూమి కేటాయించి అధునాతన భవన నిర్మాణానికి చేయూత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్, కార్యదర్శులతో కలిసి గురువారం వినతిపత్రం సమర్పించారు.మహబూబ్‌నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఎన్నో సంవత్సరాలుగా మహబూబ్ నగర్ ప్రజలకు ఆపత్కాలంలో సేవ అందిస్తూ, తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువ రక్త దాన శిబిరాలు నిర్వహించి రక్తాన్ని సేకరించి, అవసరమైన వారికి అందజేస్తుందని , మహబూబ్ నగర్ పట్టణం లో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్ కోసం అధునాతన భవనం అవసరం ఉందని గవర్నర్‌కి ఎమ్మెల్యే వివరించారు. అనంతరం గవర్నర్ గారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సేవలు అమోఘం అని, పేద ప్రజలకు చేస్తున్న సేవలను ఇలాగే కొనసాగించాలని, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్ కు అధునాతన భవన నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయింపు చేయుటకు సహకరిస్తానని ఆయన ఎమ్మెల్యే గారికి హామీ ఇచ్చారు. అనంతరం మహబూబ్ నగర్ విద్యా నిధి గురించి ఎమ్మెల్యే గారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యా నిధి ఉద్దేశాలు, విద్యార్థులకు విద్యా నిధి వలన కలిగే ప్రయోజనాలు గురించి ఆయన ఎమ్మెల్యే గారితో చర్చించారు. విద్యాభివృద్ధికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్ కోసం అధునాతన భవన నిర్మాణానికి అన్ని విధాలా సహకరిస్తామని గవర్నర్ హామీ ఇచ్చారన్నారు. అందుకు గవర్నర్ గారికి ఎమ్మెల్యే గారు కృతజ్ఞతలు తెలియజేశారు. గవర్నర్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే గారితో పాటు రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ అజయ్ మిశ్రా, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, రాష్ట్ర ఇసి సభ్యులు రమణయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో తాగునీటి సౌకర్యం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో నవాబుపేట మండలం ఇప్పటూర్ గ్రామంలో బీసీ కాలనీలో త్రాగునీటి సమస్య తొలగిపోయింది అని, త్రాగునీటి సౌకర్యం కొరకు సంప్రదించగా వెంటనే స్పందించి సింగిల్ ఫేజ్ మోటార్ ఇప్పించి తాగునీటి సౌకర్యం కల్పించారని గ్రామ కాంగ్రెస్ నాయకులు సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన కాంగ్రెస్ నాయకులు సురేష్ మాదవులు కారోబార్ యువత ఆద్వర్యంలో బోరు మోటారు ప్రారంభించారు.ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి డీసీసీ



మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

- అమలుకాని ఎన్నికలకు ముందు హామీలు
- ఉత్సవాలు తప్ప ప్రజాసమస్యలను పట్టణి ఎంపీ
- ఎంపీ మల్లురవిది ఉట్టి హడావుడి
- ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి: ప్రతిపక్షాలు

అరుణ హామీ మోడీ గ్యారంటీలు గాలికి

అరుణమ్మ హామీ మోడీ గ్యారంటీ పేరుతో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన ఎంపీ అరుణమ్మ ఇచ్చిన మాటను గాలికి వదలిపెట్టారు.ఎన్నికల తర్వాత ప్రజాసమస్యలు గాలికి వదలి ఉత్సవాలకే పరిమితమైయ్యారు. ఇచ్చిన ఏ ఒక హామీని అమలు చేయడం లేదు. తెలంగాణలో మనం ఏమి చేయగలమో అదే చెబుతాం అంటూ నమ్మ బలికారు. నూతన ఇఎస్ఐ దవఖాన నిర్మించి ఆధునిక వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పిన అరుణమ్మ మాటలు మరిచిపోయినట్లు ఉన్నారు. కేంద్రం నుంచి వచ్చే కేంద్రీయ పాఠశాలు, నవోదయ, సైనిక పాఠశాలను ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాట మరిచిపోయారు. ఇప్పటికైనా ఎంపీ అరుణమ్మ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని లేనిచో ప్రజల ఆగ్రహానికి గుకికాక తప్పదని పలు రాజకీయ పార్టీలు హెచ్చరిస్తాయి.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో నారాయణపేటలో 280, మహబూబ్‌నగర్‌లో 468 గ్రామపంచాయితీలు ఉన్నాయి. మహబూ బ్‌నగర్, జడ్చర్ల,భూత్పూర్ నారాయణపేట,కోస్గీ,మక్తల్ మున్సిపాల్టీలు ఉన్నాయి. ఎంపీ



ఎన్నికల సమయంలో ఆమె పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో విస్తృత పర్యటనలు చేసి అనేక వాగ్ధానాలిచ్చారు. ఓట్ల కోసం కాదు ప్రజల కోసం పనిచేస్తానని చెప్పారు. పార్లమెంటు పరిధిలో నూతన ఇఎస్ఐ భవనం నిర్మించి కార్మికులు,ఉద్యోగులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆరోగ్యం, ఆయుశ్మాన్, సురక్షభీమా, జీవనజ్యోతి భీమా ఏర్పాటు చేస్తాను అన్నారు. దీని వల్ల మందులకు పెట్టు ఖర్చు తగ్గుతుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి కేంద్రమే ఖర్చు బరిస్తుందన్నారు. ముఖ్యంగా సైనిక, ఆర్మీ, కేంద్రీయ, నవోదయ వంటి కేంద్ర విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తుందని ఇచ్చిన హామీని ఎక్కడా అమలు చేయడం లేదన్నారు.

ఇక నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి తీరు ఇలాగే ఉంది. అధికారంలోకి వచ్చినా ప్రతిపక్షంలో ఉండి కేంద్రాన్ని నిలదీసి రైల్వే లైన్ సాదిస్తామని చెప్పారు. నేడా ఊసే కనబడటం లేదు. ఉపాది స్కిల్ ఇండియా అంటూ కొంత హడావుడి చేస్తున్నాడు కాని కేంద్రం నుండి వచ్చే పథకాల అమలు కోసం ఏమాత్రం పనిచేయడం లేదు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదా ఇచ్చేలా చేస్తామని అన్నారు.ఇటీవలనే పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదా ఇచ్చేది లేదని తేల్చి చెప్పింది. అయినా ఎంపీ మల్లు రవి స్పందించడం లేదు. రైల్వే లైన్‌తో పాటు ఇతర పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు.

ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి



పార్లమెంటు ఎంపీగా పోటీ చేసి ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని ఎంపీ డీకే అరుణమ్మ అమలు చేయాలి. ఎన్నికలకు ముందు ప్రతిష్టాత్మకంగా ఇఎస్ఐ ఆసుపత్రిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నేడు ఆ ఊసే ఎత్తడం లేదు. ఇక కేంద్రీయ విద్యాసంస్థలయిన ఆర్మీ, సైనిక, కేంద్రీయ, నవోదయ పాఠశాలను ఎర్పాటు చేయాలి. ముఖ్యంగా మెట్రో రైల్వేలైన్ అందుబాటులోకి తెచ్చి రవాణా సైకర్యాన్ని మెరుగు పర్చాలని కోరుతున్నాం. లేనిచో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.

ఎ, రాములు,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

రాజీవ్ యువ వికాసం పథకంకు సహాయం

- ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఏప్రిల్ 14
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

రాజు యువ వికాస్ పథకం కింద జిల్లాలో లబ్ధిదారులకు 50 వేల నుండి 4 లక్షల రూపాయల వరకు సహాయం అందిస్తున్నట్లు జిల్లా విజయేందిర బోయి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం లో స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, బ్యాం కర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు మార్గదర్శకాలను విడుదల చేసిందని, ఈ పథకం కింద, మహబూబ్ నగర్ జిల్లాలోని నిరుద్యోగ యువత ఆన్‌లైన్ దరఖాస్తులను ఏప్రిల్ 14 లోగా సమర్పించాలని. స్వయం ఉపాధి పథకం కింద రేషన్‌కార్డుకు ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సహాయం అందించబడుతుంది. ఈ పథకం కింద, వ్యవసాయేతర రంగాల అభ్యర్థుల అర్హత వయస్సు 1 జూలై 2025 వరకు 21 నుండి 55 సంవత్సరాలు కలిగి ఉండాలని, వ్యవసాయయ అనుబంధాల రంగాలకు, 21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారి వార్షికాదాయం రూ.1.50 లక్షలకు మించరాదని, పట్టణ ప్రాంతాల వారి ఆదాయం రూ.2.00 లక్షలకు మించకూడదని సూచించారు. పథకం వివరాలను తెలియజేస్తూ, 50 వేల రూపాయల వరకు 100శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. 90శాతం సబ్సిడీ మరియు లక్ష రూపాయలకు 10% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు.80శాతం సబ్సిడీ మరియు 20శాతం బ్యాంకు రుణం 2 లక్షల రూపాయల వరకు, 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ 70శాతం సబ్సిడీ మరియు 30శాతం బ్యాంకు రుణం. ఈ పథకానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కాస్ట్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇచ్చిన వెబ్ పోర్టల్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఉపయోగించుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించిన తర్వాత, హార్డ్ కాపీని ఎంపీడీఓ కార్యాలయంలో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం కింద అప్లై చేసుకున్న వారి బ్యాంకుల సిబిల్ స్కోరు వివరాలను పరిశీలించాలని, ఈ పథకానికి అర్హత ఉన్న వారి అకౌంట్లో వివరాలు సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించాలని బ్యాంకర్లకు తెలిపారు. ఆసక్తిగల యువతి, యువకులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డి ఆర్ డి ఓ నరసింహులు, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, బీసీ వెల్పేర్ అధికారిని ఇందిరా, లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్, ఎంపీడీవోలు, బ్యాంకర్లు, స్పెషల్ ఆఫీసర్లు, పాల్గొన్నారు.

ఎస్సై విధులకు ఆటంకం. ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని హేమాజీపూర్ గ్రామంలో గురువారం ఏఐసీసీ ఆదేశాల మేరకు.. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర నిర్వహించారు.ఈ పాదయాత్ర కార్యక్రమంలో బాలానగర్‌ఎస్సై లెనిన్ బందోబస్తు నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా.. బిల్లింగ్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని కోయిలకుంట తండాలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై లెనిన్ తో ముగ్గురు వ్యక్తులు దురుసుగా ప్రవర్తించి నందుకుగాను గురువారం తండాకి చెందిన ముగ్గురుని అదుపులోకి తీసుకున్నట్లుపోలీసు విధులకు ఆటంకం కలిగించారు. ఈ ఘటనలో ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు..

శంకరయ్య కుటుంబానికి చెక్కు అందజేత

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఉపాధ్యాయ వృత్తి నిర్వర్తిస్తూ చనిపోయిన శంకరయ్య కుటుంబానికి ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ ద్వారా ఆరు లక్షల చెక్కు శనివారం ఉదయం 10 నుండి ఆర్ వి ఎం హాల్ ఇస్తున్నట్లు దేవరకద్ర మండల యూటిఎఫ్ అధ్యక్షులు శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏ వెంకట్ టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కే జంగయ్య టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,టి లక్ష్మారెడ్డి టీఎస్ యటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి ,జీవి నాగ మల్లేశ్వరరావు ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పాల్గొంటారని తెలిపారు. ఎం శంకరయ్య జెడ్పీ హెచ్ ఎస్ ఉంద్యాల సిసి కుంట మండలం లో పనిచేస్తూ తేదీ 2 ఫిబ్రవరి 2025 మరణించినట్లు తెలిపారు. కార్యక్రమానికి దేవరకద్ర మండలంలో పనిచేసే టిఎస్ యూటీఎఫ్ సభ్యులు ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ సభ్యులు, ఎం శంకరయ్య అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ కార్యక్రమానికి

జై సంవిధాన్ పాదయాత్ర ప్రారంభం

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలోని హేమాజీపూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మల్ల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నేటి నుండి ఈనెల 15 వరకు మండలంలోని 37 గ్రామపంచాయతీలు 12 ఎంపీటీసీ స్థానాలలో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని వాళ్ల ప్రకటించారు దీనికి మద్దతుగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనురుత్ రెడ్డి కూడా హాజరయ్యారు .ఏఐసీసీ ఆదేశాల మేరకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి బాలానగర్ మండలంలోని హేమాజీపూర్, నెలబండ తాండ.,బిల్డింగ్ తాండ, లింగారం, గాంధీ పాలెం,గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేశారు.సందర్భంగా గ్రామంలో పాదయాత్రగా వెళ్లి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గ్రామాలకు సిసి రోడ్లు బిటి రోడ్లు త్రాగునీటి సమస్య సన్న బియ్యం రెండువందల యూనిట్ల కరెంటు బిల్లు మాఫీ మహిళలకు ఉచిత బస్సు పాస్ పలు అభివృద్ధి పనులు ప్రజలకు అందుతున్నాయా లేదా అని నేరుగా ఎమ్మెల్యే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు 32 వేల మంది జరిగిందని ఆయన అన్నారు షాద్నగర్ నుండి హేమాచపూర్ వరకు డబల్ రోడ్డు బిటి వేయడానికి షాద్నగర్ ఎమ్మెల్యే వేళ్ళపల్లి శంకర్ను కలిసి ప్రతిపాదనలు పంపి రోడ్డు వేయించే బాధ్యత నాదేనా అని అన్నారు కోటి ఆరువై లక్షల రూపాయలు విలువచేసే బూర్గుల వరకు రోడ్డు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఎస్సీ సబ్ ప్లాన్ కింద 45 లక్షల రూపాయలు సిసి రోడ్లకు విధులు కేటాయించినట్లు తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని ప్రజలతో ముఖాముఖి అన్నారు జడ్చర్లలో 132/11 కెవి సబ్ స్టేషన్ కోసం ప్రతిపాదన పంపినట్లు తెలిపారు మండల పరిధిలోని సబ్ స్టేషన్ ల కోసం మంజూరు



చేసినట్లు తెలిపారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడికుంట శంకర్ నాయక్, మాజీ మండలాధ్యక్షుడు ఆది రమణారెడ్డి. పెద్ద రేవెల్లి సాధు వెంకట్రెడ్డి జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మల వెంకటేశ్వర రెడ్డి. కేసర్ వెంకటరెడ్డి. హరి సింగ్ నాయక్ హేమాజిపూర్ మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి లింగారం యాదయ్య గౌడ్. యాదయ్య. మాజీ ఎంపిటిసి ప్రదీప్ గౌడ్ వివిధ గ్రామాలకు చెందిన మాజీ ఎంపీటీసీలు. మాజీ సర్పంచులు కార్యకర్తలు అభిమానులు వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు అభిమానులు పాదయాత్రలో పాల్గొన్నారు. నవతెలంగాణ నవాబుపేట.. ఏఐసీసీ అధిష్టానం పిలుపుమేరకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ప్రారంభించిన సందర్భంగా బాలనగర్ మండలంలోని హేమాజీపూర్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర ప్రారభించిన సందర్భంగా చౌడూరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి బాలనగర్ మండలంలోని హేమాజీపూర్ నేలబండ తాండ బిల్డింగ్ తండా లింగారం గాంధీ పాలెం గ్రామాలలో పాదయాత్రగా వెళ్లి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారని తెలిపారు ,ఈ కార్యక్రమంలో భాగంగా నవపేట్ మండలం చౌడూరు గ్రామ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఎండి ఆసిఫ్ పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నీట్ ఎంసెట్ కోచింగ్ నడుపుతున్న కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా నీట్ ,ఎంసెట్ పేరుమీద నడుస్తున జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో కొన్ని ప్రవేట్ జూనియర్ కళాశాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున కళాశాలలపై చర్య తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ 1 వరకు కళాశాలలు ప్రారంభించొద్దు ప్రభుత్వా నిర్ణయానికి విరుద్ధంగా నడుపుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో భౌతికంగా దాడులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ ఉపాధ్యక్షుడు నందు నాయకులు సాయి ప్రవీణ్ పాల్గొన్నారు.

జనాభా దమాషా పద్ధతిలో రిజర్వేషన్లు కేటాయించాలి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కులగరణ దుస్తులు పెట్టుకొని జనాభా తమాషా పద్దతిలో రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ చౌరస్తాలోని బీసీ సంఘము కార్యాలయం లో బీసీ జాగృతి సేన నాయకుల తో కలిసి బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గు పల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంబీసీ కులాలగణన చేపట్టి విద్యా,,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ, పారిశ్రామిక,ఉపాధి,సాంస్కృతిక రంగాలతో పాటు ప్రైవేట్ రంగంలోకూడా జనాభా దామాషా నిష్పత్తిగా రిజర్వేషన్లు కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ ని ముఖ్యమంత్రిని చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికలలో ప్రకటించిన బిజెపి పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ను రెండు శాతానికి తగ్గించి ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంటు సమావేశాలలో కేంద్ర ప్రభుత్వం బీసీరిజర్వేషన్బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదించిరాజ్యాంగసవరణచేసిచట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లతో పాటు, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు మరియు దేశ జనాభాగంలో బీసీ కుల గణన చేపట్టాలనికేంద్రప్రభుత్వానిడిమాండ్ చేశారు. కార్యక్రమం లో బీసీ జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, నాయకులు తిరుమలేష్, అంజిలప్ప, రవి, తి మ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటర్న్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామదాసు డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు సుమారు 100 మంది టెలికాం , పోస్ట్ ఆఫీస్ ల ప్రాంగణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల రూల్స్ సవరిస్తూ ఆర్థిక బిల్లులు ఆర్థిక బిల్లుకు దీని జతపరచి కుట్రపూరితంగా ఆమోదించిందని ఆరోపించారు . ఈ చట్టం సి.పి.ఎస్ అమలు తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు ఏ విధంగానూ ఆర్థిక ప్రయోజనం లేదని, దీనివలన 1-1-2026 ఇవ్వవలసిన ఎనిమిదవ పిఆర్సి తన ఇష్టం వచ్చిన తేదీకి ఇవ్వవచ్చు వ్యతిరేకించే స్థితి ఇటు పెన్షనర్లకు గాని ఉద్యోగులకు గాని ఉండదన్నారు. కొత్త పిఆర్సి అమలు తర్వాత ఎవరైతే రిటైర్డ్ అవుతారో వారికి మాత్రమే పెన్షన్ రివిజన్ ఉంటుంది పిఆర్సికి ముందు పెన్షన్ పొందుతున్న వారికి పెన్షన్ రివిజన్ ఉండదని తేల్చి చెప్పడం సరైనది కాదన్నారు. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు మాత్రమే అనుకుంటే పొరపాటు దీనిని ఆటోమేటిక్ గా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలు చేస్తాయి. అంటే మన పి ఆర్ సి ఫలితాలు ప్రస్తుత టెన్షన్ పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ కు అందవు రివిజన్ కూడా . పోతుందన్నారు. ఈ పెన్షన్ రూల్ సవరణల వల్ల 40 సంవత్సరములపాటు దేశానికి సేవలు అందించిన కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల ప్రాథమిక హక్కును హరించినట్లయింది భవిష్యత్తులో పదవీ విరమణ పొందే వారికేకాకుండా పెన్షన్ పెరుగుదల ఏ తేదీ నుంచి ఉండాలో కూడా నిర్ణయించే అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆమోదించిన ఈ పెన్షన్ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నిరసన ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో టెలికాం పోస్టల్ డిపార్ట్‌మెంట్ తోపాటు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



జిల్లాలో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయాలి

- జిల్లా ఇన్చార్జీ అరవిందకుమార్ యాదవ్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లాలో యువజన కాంగ్రెస్ విభాగాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్చార్జ్ అరవింద్ కుమార్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ ఆవేజ్ ఆహ్మద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు శివంత్ రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాసుయాదవ్, ఆయా అసెంబ్లీ అధ్యక్షులు సల్మాన్, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, సంజీవరెడ్డి, సలావుద్దీన్, ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యువజన కాంగ్రెస్ సమావేశం

అంతకుముందు పార్టీ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్యక్షులు మహమ్మద్ అవేజ్ ఆహ్మద్ అధ్యక్షతన జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జీ అరవింద్ కుమార్ యాదవ్ జైబాపు, జైభీమ్. జైసం విధాన్ కార్యక్రమంపై యువజన కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిది జహీర్ అఖ్తర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేట మండలంలోని మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాలాజీ మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో మెగా పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య, మార్కెట్ చైర్మన్ హరలింగం, వెటర్నరీ డాక్టర్ రవిచంద్ర ప్రారం భించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ సెక్రెటరీ రమేష్ కుమార్ పశు వైద్య డాక్టర్ రవిచంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డైరెక్టర్లు ప్రభాకర్ పురుషోత్తం రెడ్డి కుమార్ పద్మమ్మ కొల్లూరు నాయకులు రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SPECIAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (MOBILE) FOR TRAIL OF CASES UNDER PCR ACT- CUM-II ADDL JUNIOR CIVIL JUDGE, SANGAREDDY DISTRICT,

AT SANGAREDDY

O.S.NO. 27 OF 2025

BETWEEN:

Sri. Lakdaram Sandeep Reddy, ... Plaintiff

AND

Sri. Kota Raju & 2 Others. ......Defendant 1 to 3

NOTICE

To,

2. Sri. GavaniBucha Reddy, S/o. Late. G. Basi Reddy, Aged 69 years, Occ: Retd. Eemployee, R/o. H. No. 8-9-93/N/E/ 244, Hastinapuuram North Extension, Rangareddy (D) - 500079.

3. G. Anuradha, W/o. Sudhir Reddy, Aged 62 years, Occ: Housewife, R/o. Lemamidi, Kesampet (M), Mahaboobnagar (D), - 504089.

.... Defendant No.2 and 3

Whereas the Plaintiff has filed the above Suit for Declaration of Title against the Defendants. Take notice that, the above Suit vide OS No. 27 of 2025 is posted to 09.04.2025 at 10:30 AM., for your appearance before the Special Judicial Magistrate of First Class (Mobile) For Trail of Cases Under Pcr Act- Cum-IIAddl Junior Civil Judge, Sangareddy District, at Sangareddy. In default of your appearance on that day the matter will be heard Ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//

D. RAJASHEKAR,
Advocate,
Sangareddy,

సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య :కలెక్టర్



నవతెలంగాణ-వనపర్తి

భూస్వాములు, దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు వీరోచితమైన పోరాటం చేసిన వీరుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురు వారం కలెక్టరేట్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు జి.వెంకటేశ్వర్లు, యాదయ్య హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ మి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి అమరుడైన కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో భానుప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన పెబ్బేరు ఎస్సై

నవతెలంగాణ-పెబ్బేరు



పెబ్బేరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గంగిరెడ్డి యుగంధర్‌రెడ్డి గురువారం ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధు ల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించొదన్నారు. శాం తి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెద్దమందడి ఎస్సైగా పని చేసిన యుగంధర్ రెడ్డి పెబ్బే రు పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాల ని ఎస్సై మండల ప్రజలను కోరారు.

సామాజిక రుగ్మతల అంతం కోసం పోరాడుదాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ-వనపర్తి

శ్రమదోపిడీ, సామాజిక అణచివేత, వివక్షత అంతం కోసం పోరాడుదామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు అధ్యక్షతన నిర్వహించిన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపెన్లో సీఐటీయూ అనుబంధ సంఘాల కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6న కార్మిక ఉద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదీవే వర్ధంతి, ఏప్రిల్ 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఉద్యమ నేత విమల రణదీవే జయంతి, ఏప్రిల్ 11న భారత సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా వనపర్తి జిల్లాలో ఈ క్యాంపెయిన్ కార్మిక వర్గం అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ మన భారత దేశంలోనే ఉందన్నారు. శాస్త్రా సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభి వృద్ధి సాధించినా సాటి మనిషిని మనుషులుగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషమన్నారు. కులం, మతం, ప్రాంతం, లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతులు మనదేశంలో ప్రజలు కార్మికులను ఐక్యం కాని వ్వకుండా ముళ్లకంచెల్లా ఉన్నాయన్నారు. దోపిడీ వర్గ ప్ర యోజనాల కోసం పాలకవర్గాలు కార్మిక వర్గంలో సున్ని తమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నాయన్నారు. కార్మిక వర్గం ఐక్యతను విచ్ఛిన్నం చేసిన దోపిడీ వర్గాలు తన ప్రయోజనాలు కాపాడుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో నేటికీ ఇంకా అక్కడక్కడా పరిశ్రమలు, విద్యాలయాల్లో పని ప్రదేశాల్లో చాపకింద నీరుల కులవ్యక్షత కొనసాగు తోందన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ, ఉద్యోగస్తులు కుల వివక్ష దాడులకు గురవుతూనే ఉన్నారన్నారు. వేల సంవత్సరాలు దాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. దేశభక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజల కార్మికుల్లో చిచ్చు పెడుతున్నదని, దళితులు గిరిజనులను మైనార్టీలపై విచ్చలవిడిగా దాడులు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కల్గిస్తోందన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని ఆ పార్టీ అగ్రనేతలు బహిరంగానే ప్రకటించారని గుర్తు చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగం, అంబేద్కర్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత పౌరులపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 6 నుండి 14 వరకు జరిగే సామాజిక క్యాంపెన్లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మనవాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎస్.రమేష్, బుచ్చమ్మ, మదన్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి

- తె.వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు

నవతెలంగాణ-వీపనగండ్ల



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కూలీలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమై మూడు రోజులు గడిచినా వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఏగ్రామంలో కూడా అధికారులు ఉపాధి కూలీలకు పనులు కల్పించలేదన్నారు. వామపక్షాల మద్దతుతో యూపీఏ హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. కూలీలకు వంద రోజులు పని కల్పించాలని, లేకుంటే భృతి చెల్లించాలని చట్టం చెబుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు పథకానికి నిధులు మంజూరు చేయకుండా, పనులు కల్పించకుండా ఆన్‌లైన్‌లో సవరణ చేస్తోందన్నారు. దీంతో కూలీలకు పనులు లేకుండా ఇంటి దగ్గర ఉండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. వ్యవసాయ, ఉపాధి పనులు లేక కూలీలు తీవ్ర ఆందోళన గురవుతున్నారన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలు అదుపులో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందుతుందన్నారు. పార్లమెంట్ సభ్యుల వేతనాలు లక్షల్లో పెంచుకునేందుకు చట్టం చేసుకుని ఉపాధి కూలీలకు ఆర్థిక సంవత్సరంలో రూ.7 రూపాయలు పెంచడం దారణమన్నారు. రోజు కూలి రూ.307 చెల్లిస్తున్నామని ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో కూలీలకు రూ.200 కూడా రావడం లేదన్నారు. కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలి రూ.600 ఇవ్వాలని, పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు కూలీలకు ఉపాధి పనులు కల్పించకుంటే కూలీలను సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్

నవతెలంగాణ-వీపనగండ్ల



హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డిగోపుల మహేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిరక్షణకై విద్యార్థులు పోరాటం చేస్తుంటే అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రాలైన విశ్వవిద్యాలయాలను పటిష్టం చేసేదిపోయి అమ్మకానికి పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా, ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకునేది పోయి యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల ను అభివృద్ధి పేరుతో తీసుకొని, అక్కడ ఉన్న పకృతి విధ్వంసం చేయడం సరి కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి భూముల వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా బాలగౌడ్

నవతెలంగాణ-వీపనగండ్ల



సీఐటీయూ మండల కన్వీనర్‌గా బాలగౌడ్ ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో మండ ల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా బాలగౌడ్, కమిటీ సభ్యులుగా ఆశన్న, బాలకృష్ణ చారి, రంగస్వామి, సుగుణబాయ్, సువర్ణ, రాధ, రాణి, దర్గయ్య రామన్ గౌడ్, ఆంజనేయులు, శ్రీను, విజయ్, ఈశ్వర య్య, మధు, నీరజ, రాధతో పాటు 17 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమ స్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

పెద్ద చింతలయ్యకు ఘన నివాళులు

నవతెలంగాణ-వీపనగండ్ల



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బోరెల్లి పెద్ద చింతలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, ఎండీ.మహబూబ్ పాషా, ఆవాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.పెద్ద ఖాజా, సీపీఎం గ్రామ కన్వీనర్ రవిప్రసాద్ గురువారం పెద్ద చింతలయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలయ్య 1992లో గ్రామంలో ఎర్రజెండా ఆధ్వర్యంలో ప్రజా పోరాటాల్లో తన వంతు పాత్ర పోషించారని, భూపో రాటంలో కమ్యూ నిస్టు పార్టీ కార్యకర్తగా రాజీలేని పోరాటాలు చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

సహాయ కేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోనే మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రాజీవ్ వికాస్ యోజన పథకం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీపాద తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువజన పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు సహాయ కేంద్రంలో దరఖాస్తు ఫారాలు ఇవ్వాలని, ఎవరైతే చదువు రానివారు ఆన్లైన్ దరఖాస్తు కాకుండా ఉంటే నేరుగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీరామ్ రెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెబ్బేరు

నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని లారీ ఢీకొట్టడంతో మృతి చెందిన సంఘటన పెబ్బేరులో చోటుచేసుకున్నది. ఎస్సై యుగంధర్ రెడ్డి వివరాల ప్రకారం నాచహళ్లి గ్రామానికి చెందిన విష్ణుచారి (57) గురువారం కొల్లాపూర్ చౌరస్తా నుంచి కొల్లాపూర్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా వెనక నుంచి అతి వేగంగా వచ్చిన సిమెంట్ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విష్ణుచారికి తీవ్ర గాయాలు కావడంతో 108 ద్వారా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. విష్ణుచారి కూతురు శైలజ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ షైక్ దాదావలి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాతా శిశు సంరక్షణ కేంద్రంలో సౌకర్యాలు కల్పించండి

- కలెక్టర్‌కు ఐద్వా నాయకుల వినతి

నవతెలంగాణ-వనపర్తి



కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేస్తున్న ఐద్వా నాయకులు

మాతా శిశు సంరక్షణ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలంటూ గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పస్తుతం మాతా శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్ట్ నియామకం చేపట్టలేదన్నారు. చిన్న పిల్లలకు అవసరమైన స్కానింగ్ యంత్రాలు అందుబాటులో ఉండాలని తగిన సిబ్బంది నియామకం కోసం గర్భిణులు, శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అందుకోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో సౌకర్యాల మెరుగుదల, టీచర్స్ కాలనీ హాస్పిటల్ కొనసాగింపు గురించి కలెక్టర్ కు వివరించారు. ఐద్వా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12,13,14 తేదీలలో రిలే దీక్షలు చేశామని, అయినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య హక్కులను దృష్టిలో ఉంచుకుని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో తక్షణమే రేడియాలజిస్టును నియమించి, స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ సిబ్బంది కోసం ప్రయత్నం చేస్తున్నామని, ఎవరైనా మీ దృష్టిలో ఉంటే కూడా తమకు చెప్పాలన్నారు. టీచర్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌ను ఎత్తివేయడానికి ప్రయత్నించడం తగదన్నారు. అక్కడి ప్రజలకు అత్య వసర వైద్యసేవలను అందించే ప్రాధాన్యత కలిగిన ఆసుపత్రిగా ఇది ఉపయోగపడుతోందన్నారు. కావున హాస్పిటల్‌ను కొనసాగిస్తూ అందుబాటులో మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించాలని లేని పక్షంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి నిరాహార దీక్షలు, ఆమరణ దీక్షలు చేపడుతామని కలెక్టర్‌కు వివరించినట్టు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఐద్వా జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సాయిలీల, ఎ.లక్ష్మి, కోశాధికారి కవిత, సహాయ కార్యదర్శి ఉమా తదితరులు ఉన్నారు.

ఫోక్సో యాక్ట్ 2012లో కఠిన శిక్షలు

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజని



నవతెలంగాణ-వనపర్తి

ఫోక్సో యాక్ట్ 2012లో కఠినమైన శిక్షలు ఉన్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు. వనపర్తి పట్టణంలోని గిరిజనుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫోక్సో చట్టం అనేది అత్యంత కఠినమైన చట్టమని ఇది 2012లో అమలులోకి తెచ్చారని. ఈ కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల నుండి జీవిత ఖైదీ కూడా పడే అవకాశం ఉందన్నారు. బాల్యవివాహాలు గ్రామాల్లో ఇప్పటికీ జరుగుతున్నాయని ప్రతిరోజు నాలుగు వేలకు పైగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సర్వేలలో తెలుస్తుందన్నారు. విద్యాహక్కు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి తెలియజేయడంతో పాటు త్వరలో లీగల్ సర్వీసెస్ క్లబ్బును ఈ పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్.బాలానగయ్య, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, గిరిజన పాఠశాల సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది స్వాతి ఈశ్వర్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మేలు జరిగేలా చర్యలు

- జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ నాయక్

నవతెలంగాణ-మదనాపురం



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ అన్నారు. మదనాపురం మండలంలోని రైతు వేదికలో గురువారం మదనాపురం, కొత్తకోట,ఆత్మకూర్, అమరచింత మండలాలలోని వరి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల నిర్వహణకు సంబంధించి సూచనలు ఇచ్చి రైతుల పట్ల మరింత మేలు జరిగేటట్లు చూడాలన్నారు. శిక్షకులు ప్రాముఖ్యతపై తెలుసుకోవాలన్నారు. ధ్యానం తేమ శాతం, తనిఖీల విధానంపై ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చి మార్గదర్శకాలపై నిబంధనలు పాటించాల్సిన పద్ధతులపై, న్యాయమైన కనీస సదుపాయాలు రైతులకు తాగునీటి సదుపాయం, వేడి నుండి రక్షణ కోసం షెడ్ల ఏర్పాటు, బరువుల తూకం ఆపి పరికరాలు సరైన స్థితిలో ఉండేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు,నాలుగు మండలాల ఏఓలు,ఏఈఓలు, వరి కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని నెల్విడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బలరాం యాదవ్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బేరి వెంకటేష్ నూతన గృహాన్ని సందర్శించారు. అనంతరం రామన్‌పాడు గ్రామంలో ఆనంద్‌గౌడ్ తల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇటీవల చేపల వేటలో మృతి చెందిన గిరెన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యానిచ్చారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీలు విశ్వేశ్వర్, వామన్‌గౌడ్, కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, యూత్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు కురుమూర్తి, తిరుపతయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలోని గూడెం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహిస్తున్న గూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్‌యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శరీర దారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు నాగరాజు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకెళ్లాలి



నవతెలంగాణ- వీపనగండ్ల

లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని లిటిల్ స్టార్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శేఖర్ యాదవ్ అన్నారు. పానగల్ మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామంలో లిటిల్ స్టార్ హైస్కూల్లో గురువారం పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉన్నత చదువులపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ అంతా పోటీ ప్రపంచమని విద్యార్థులు కూడా దానికి దీటుగా పోటీపడి చదవాలని సూచించారు. కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు మాట్లాడుతూ మారుతున్న ప్రపంచంలో విద్యా ఉపాధి అవకా శాల్లో మార్పులొస్తున్నాయని దానికి అనుగుణంగా విద్యార్థులు ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, నరేష్, ఎం.వెంకటస్వామి, బీరయ్య, బాలరాజు , హాస్టల్ ఇన్చార్జి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈనెల14వరకు దరఖాస్తు చేసుకోవాలి



దరఖాస్తు పత్రాలు తీసుకుంటున్న ఎంపీడీవో

నవతెలంగాణ -వీపనగండ్ల

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోడానికి ఈ నెల14 వరకు గడువు ఉందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని చిన్నంబావి మండల ఎంపీడీవో రమణారావు అన్నారు. అదనపు కలెక్టర్ ఆదేశానుసారం మండల కార్యాలయంలో గురువారం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు దరఖాస్తు పత్రాలను కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌లో స్వీకరించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఆసక్తి గల యువతీ యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నించర్ల, బాలకిష్టపురం, అమరచింతతో పాటు మండల పరిధిలోని సింగంపేట, చంద్రప్ప నాయక్ తండా తదితర గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్, రహమతుల్లా, తులసిరాజు, అమరచింత మండల రెవెన్యూ అధికారి వెంకటేష్, అమరచింత మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, వివిధ గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పింఛన్లు మంజూరు చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం పిన్నెంచెర్ల గ్రామంలోని లబ్ధిదారులకు వివిధ రకాల పింఛన్లు మంజూరు చేయాలని రైతు సం ఘం నాయకులు మండల అభివృద్ధి అధికారి శ్రీపాదకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, బీడీ కార్మికులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటి వరకు మంజూరు కాలేదన్నారు. అర్హులందరికీ పింఛన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాబర్ట్, మోష, శివన్న, దాసన్న, పద్మ, మన్యం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

అధికారులు ప్రజలను ఇబ్బందులు పెడితే సహించేది లేదు : మంత్రి జూపల్లి



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడానికి వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు గ్రామ ప్రజలు మరియు పలు గ్రామాల ప్రజలు మండల ప్రజలు తీరుతనలపై, అధికారుల నిర్లక్ష్యంపై మంత్రికి వివరించగా ఆయన వెంటనే స్పందించి ప్రజాప్రతినిధుల, ప్రజల సమస్యల్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా సివిల్ సప్లై అధికారిమరియు కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ తో పాటు వివిధ శాఖల అధికారులతో మాజీ తాజా ప్రజా ప్రతినిధుల, ప్రజల సమక్షంలో కల్వకోలు గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. భూ సమస్యలపై, విద్యార్థుల సర్టిఫికెట్లపై, సంక్షేమ పథకాల తీరుతనలపై అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రజలు చెప్పగా మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను మళ్లీ ఇటువంటి సమస్యలు పునరావతమైతే చట్టపరంగా చర్యలు తీసుకోక తప్పదని ఎంతటి వారైనా ప్రజా పాలనలో ప్రజలకు బాధ్యులుగా ప్రవర్తించాలని ఆయన హెచ్చరించారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు వారికి రసీదు ఇచ్చి న్యాయం చేసే విధంగా ప్రవర్తించి ప్రజల మనల్ని పొందాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు భూ సమస్యలపై పోతే నకలు కావాలని ఫైళ్లను పెండింగ్లో పెట్టడం భారీగా డబ్బులు లాగడం చేస్తున్నారని ప్రజలు ఆయన దృష్టికితీసుకువెళ్లగా భూ సమస్యలను నకళ్ళు రెవెన్యూ కార్యాలయంలో ఉంటాయని సర్వే నెంబరు చెబితే వాటి పూర్తి వివరాలు తెలుస్తాయని వాటిని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడితే అలాగే ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణలో జాప్యం జరిగిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని ఆయన అన్నారు. ఎవరైనా ఇలాగే ఇబ్బందులు పెడితే కొల్లాపూర్ లో ఉన్న తన కార్యాలయంలో దరఖాస్తులలో పూర్తి వివరాలు ఇస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.

పిడుగుపాటుకు ఇంటి కుమ్మి ధ్వంసం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ళ తిరుపతయ్య ఇంటిపై గురువారం సాయంత్రం కృష్ణ వానకు పిడుగు పడటంతో ఇంటి పై కప్పు, కుమ్మి పాక్షికంగా ధ్వంసమై నెర్రెలు బారినట్లు గ్రామస్తులు తెలిపారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగలేదని వారు తెలిపారు.

పలకరించిన తొలకరి వర్షం

నవతెలంగాణ - ఉప్పునుంతల

గత కొద్దిరోజులుగా ఎండలకు తాళలేక జనం ఇబ్బందులు పడ్డారు. అయితే మూడు రోజులుగా జిల్లాల్లో అక్కడక్కడ ఉరుము మెరుపులు మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన విషయమే గురువారం ఉప్పునుంతల మండలం తూర్పు గ్రామాలైన రాయిచేడ్ లో మధ్యాహ్నం ఒంటిగంటకు గంటసేపు వాన దంచి కొట్టింది. పక్క గ్రామాలైన పిరట్వానిపల్లి, గువ్వలోనిపల్లి పలు గ్రామాలలో మోస్తారు వర్షాలు కురిశాయి.

ఫోటో వీడియో గ్రాఫర్ల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ - బల్మూరు

బల్మూర్ మండల ఫోటో.. వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమం అచ్చంపేట తాలూకా ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం బల్మూరు మండల కమిటీని వేయడం జరిగిందని తెలిపారు. అధ్యక్షులుగా కాట్రావత్ గణేష్, ప్రధాన కార్యదర్శిగా రాజేష్, కోశాధికారిగా రఫీ కమిటీ సభ్యులుగా ఎన్ను కున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీని సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో అచ్చంపేట తాలూకా అధ్యక్షులు తాటికొండ గిరి, జిల్లా ఉపాధ్యక్షులు షకీల్, తాలూకా కోశాధికారి నాయకపు సలేశ్వరం, మాజీ అధ్యక్షులు నారాయణ గౌడ్, మండల మాజీ అధ్యక్షులు ఇట్టే శేఖర్, సీనియర్ ఫోటో గ్రాఫర్ శక్రు నాయక్ నాగయ్య గౌడ్, రాజేష్, మధు యాదవ్,పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ - చారకొండ

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ సి వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది పేదలందరికీ కడుపునిండా పౌష్టిక ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం చాలా గొప్ప కార్యక్రమం అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్, మండల అధ్యక్షుడు బలరాం గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు ,మాజీ ఎంపీటీసీ నరసింహ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి మహేందర్,రమేష్,ఎన్ఫోర్స్మెంట్ రాఘవేందర్ రెడ్డి , ఎంపిడివో,సీపీఐ(ఎం) నాయకులు అశోక్ , గజ్జె కొండల్, కిసాన్ సెల్ వెంకట్ రెడ్డి,యూత్ ప్రెసిడెంటు గణేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, గుండె శివ, కుకూడల శ్రీను,రామకృష్ణ , సత్తార్,వెంకటయ్య వేముల రవి, కందికంటి కిరణ్ ,రాము, ఎల్లయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర, శ్రీను, డాక్టర్ సత్యం,గోరేటి శివ,డైరెక్టర్ జగన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆంజనేయ స్వామి బ్రహోత్సవాలు

నవతెలంగాణ - వంగూరు



సువర్చలాసహిత ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో 4 తారీకు వరకు జరగనున్నట్లు ఆలయ చైర్మన్ ముత్యాల విష్ణువర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ గున్న శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం కలశం పూజలు హెూమధాలు వాస్తు పూజ యంత్ర స్థాపన దేవత విగ్రహాల స్థాపన, ధ్వజస్తంభం ఏర్పాటు నాలుగవ తారీకు శు క్రవారం పోలేరమ్మ బోనాలు ఈ ఉత్సవాలు జరుగుతున్న నాలుగు రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ చర్యలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తెలిపారు. దేవాలయం విద్యు త్ కాంతులతో ముస్తాబు చేశామన్నారు.

కోళ్ల ఫారం షెడ్డును తొలగించాలి : కేవీపీఎస్



నవతెలంగాణ - తాడూర్

మహనీయుల జయంతుల సందర్భంగా ఎలాంటి అవచానియా సంఘటనలు జరుగకుండా చూడాలి కుల వ్యవస్థ అంటరానితనంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలి దళితవాడకు దుర్వాసన వస్తున్న కోళ్ల ఫారం షెడ్డును తొలగించాలి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న డిమాండ్ తాడూరు మండలం గుంతకోడూరు గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ద్వేషించి కేవీపీస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ మహనీయుల జయంతుల సందర్భంగా ఏప్రిల్ నెల మొత్తం కులవ్యక్షత అంటరానితనం రూపుమాపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితవాడకు ఆనుకొని కోళ్ల ఫారం షెడ్యూల్ నుంచి దుర్వాసన రావడంతో దళితులు రోజు ఇబ్బందులు పడుతున్నారని దీనిపైన అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కేవీపీస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న డిమాండ్ చేశారు. గ్రామంలో దళితవాడకు శశాన వాటిక రెండు ఎకరాలు ఏర్పాటు చేయాలని దళితులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వాగ్దానం చేసి ఇప్పుడు పట్టించుకోవడంలేదని ఆవేద వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు అంతటి చంద్రయ్య అంతటి పరశురాం అంతటి బంగారయ్య అంతటి శ్రీకాంత్ శ్యాంసుందర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న రేవంత్ సర్కారు

- డివైఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు పి. శివశంకర్ వరప్రసాద్

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని పెట్టుబడిదారులకు కట్టబెట్టాలని రేవంత్ రెడ్డి సర్కార్ చూస్తుందని, ఆ ఆలోచనను ఉపసంహరించుకోవాలని డీవైఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు పి. శివశంకర్ వరప్రసాద్ అన్నారు.గురువారం జరిగిన డివైఎఫ్ఐ కోడేరు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తికి ప్రభుత్వం రక్షణగా ఉండాల్సిందిపోయి రియల్ ఎస్టేట్ సంస్థలాగా మారి వేలం వేస్తే ఇక భవిష్యత్ తరాల ఉనికి ఏంటని ఆయన ప్రశ్నించారు. భూముల వేలం వల్ల ప్రభుత్వంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులకు వ్యక్తిగతంగా లాభం కలుగుతుందే తప్పా ప్రజలకు ఎలాంటి మేలు జరుగదన్నారు. అరెస్ట్ చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూముల వేలాన్ని ఉపసంహరించుకోకపోతే దశలవారీగా పోరాటాలు ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో డివైఎఫ్ఐ మండల నాయకులు రామస్వామి, ప్రేమ్ రాజు, యం శేఖర్ పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి వారికి సన్న బియ్యం ఇస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కల్వకోల్, చెన్నపురావ్ పల్లి, నారాయణ పల్లి, మారెడమాన్ దీన్నే, గ్రామాలలో ఎక్సైజ్ పర్యాటక సంస్థ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తో కలిసి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా రాష్ట్ర ప్రజలకు అందిస్తుందని సంక్షేమ పథకాలు అందని యెడల నిరుత్సాహానికి లోను కాకూడదని అందరికీ అందే విధంగా ప్రభుత్వం ప్రక్షాళన చేస్తుందని గత ప్రభుత్వం హామీలు ఇవ్వడం మే తప్ప వాటి నెరవేర్చిన పాపాన పోలేదని ఏమైనా చేస్తే కమిషన్ల కోసం మాత్రమే చేసిందని ఆర్భాటం ఎక్కువ సంక్షేమం తక్కువ చేసి ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో తోసి ఇవాళ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి అప్పుల పాలు చేసిందని ఆయన దూయబడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన అప్పులు తీరుస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను దశలవారీగా తీరుస్తూ వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని వాటిని తీర్చేందుకు కమిటీలను వేసి గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. ఎన్ని ఒడిదురుకులు వచ్చినా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ప్రభుత్వ లక్ష్యమని మాది చేతల ప్రభుత్వం కానీ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని వీటిని అన్నిటిని ప్రజలు గ్రహిస్తున్నారని గత ప్రభుత్వం అప్పులు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పై పెట్టడం వల్ల కొంత ఆలస్యం జరిగిన మాట నిజమని సంవత్సరం న్నార కాలంలోని , ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ తదితర సంక్షేమ కార్యక్రమాలను నెరవేర్చడం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మురళీధర్, సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దండు నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు, ప్రతాపరెడ్డి, రామచంద్రయ్య, కామ్రేడ్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు వి సత్యం, పగడాల చిన్నయ్య రాధా, రామ్ లాల్ నాయక్, చిందు వెంకటస్వామి, నాగమ్మ కురుమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రావు, మధు, ఫోటో స్టూడియో విజయ్ కుమార్, గులాం రసూల్, రేషన్ షాప్ డీలర్లు, శ్రీనివాసులు, శివకుమార్, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ : తెలంగాణ ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని పలు వార్డులలో రేషన్ షాపులలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు ప్రారంభించారు. గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని 6, 5,17,18,వ వార్డులలో రేషన్ షాపులలో ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మైముద బేగం ఖాదర్ పాషా , మాజీ కౌన్సిలర్లు నరసింహారావు బరిగెల రాముడు యాదవ్ , కర్నె అలివేల వాసు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దురయ్య స్వామి , రామదాసు వనజ రెడ్డి , సంధ్య , చంద్రు మేది నవాజ్ వార్డు నాయకులు, రేషన్ డీలర్లు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

మహబూబ్‌నగర్ డెస్క్ : బిజనేపల్లి మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రేషన్ షాప్ 1లో ప్రారంభం చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లేట్ల బాలస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసి పేదలకు అనారోగ్యానికి కారణంగా చేసినారు కానీ ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రజలకు పౌష్టిక ఆహారాన్ని అందించే దిశగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది అని ఆయన తెలియజేశారు కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లేట్ల వెంకట్ మాజీ ఎంపిటిసి ప్లేట్ల రాములు అధినారపు సంజీవ గొల్ల రాజు గొల్ల పర్వతాలు లక్ష్మి కాంతారావు మన్యం రేషన్ డీలర్ గంధం మహేష్ వెంకటస్వామి మోహనా చారి తదితరులు పాల్గొన్నారు

ఊరుకొండ: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మ గోని వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం ఊర్కొండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేశారు. జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు ఊర్కొండ కేంద్రం తోపాటు ఇప్ప పహాడ్ తదితర గ్రామాల్లో గల రేషన్ దుకాణాల్లో మండల కాంగ్రెస్ నాయకులు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ కోటి, మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : పెంట్లవెల్లి మండల ప్రజా సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్ అన్నారు. జటప్రోలు గ్రామంలో మండల తహసిల్దార్ జయసింహ తో రేషన్ షాపు లో సన్న బియ్యాని వారు ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిదా వారి కోటి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల, రైతుల సంక్షేమ పథకాల ప్రభుత్వము అని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చేరుకున్న వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని మండల కేంద్రంలోని 3వ రేషన్ దుకాణంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు, రైతులు, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలని గొప్ప ఆలోచన చేసి, గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉగాది పర్వదినాన సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.రాష్ట్ర వ్యవసాయ ప్రణాళిక సంఘం సభ్యులు కొండారెడ్డిపల్లి కెవిఎన్ రెడ్డి, స్థానిక తాహసిల్దార్ ప్రమీల ప్రారంభి ంచారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి ,కల్వకుర్తి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వంగూరు మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాడూరు : మం. గ్రామంలో 6వ వార్డు శ్రీ చెన్నకేశవ కాలనీ ఉన్నటువంటి రేషన్ షాప్ 2 తాడూరులో ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి గారికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

మహబూబ్‌నగర్ డెస్క్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంలో పేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేపట్టి పౌష్టికాహారం అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.బీజనేపల్లి మండల కేంద్రంలోని 31వ రేషన్ షాపులో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కలిసి గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో సురేష్ కుమార్, తహసీల్దారు శ్రీరాములు, నాయబ్ తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ కతలప్ప, పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్ష డు మిద్దె రాములు, వెంకటస్వామి, అమృత్ రెడ్డి, డీలర్లు వెంకటేష్ గౌడ్, రంగ రాజు, గోవిందు నాయక్ గంధం, మహేష్, తదితరులు పాల్గొన్నారు

వైభవంగా బీరప్ప పండుగ

నవతెలంగాణ - ఉప్పునుంతల

మండలం పరిధిలోని కొరటికల్‌లో బీరప్ప పండుగను ఈనెల బుధవారం నుండి మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించే బీరప్ప పండుగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు బీరప్ప నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బీరప్ప ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజల్లో మొదటి రోజు భాగంగా గంగ స్నానాలు, బీరప్ప కంచర్లు గురువారం మహిళలు బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భక్తులు బీరప్ప పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. బీరప్ప పెద్ద పరం పూజలు నిర్వహించారు. శుక్రవారం మారుపతం, విందు భోజనాలు ఏర్పాట్లు చేయనున్నట్లు న్యాదిరి పార్వతమ్మ పర్వతాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని ఆవంచ గ్రామంలో శ్రీ మహాలక్ష్మి గోదాసమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం స్వామి కళ్యాణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూలు ఎమ్మెల్యే కూచికుల్ల రాజేష్ రెడ్డి హాజ రయ్యి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ సమీపంలో ఉన్న ఐశ్వర్య గణపతిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు మండల పార్టీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే అంట ఉన్నారు.

ముగ్గురికి రెండు రోజులు జైలు శిక్ష

నవతెలంగాణ - వంగూరు

శ్రీశైలం క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా వంగూరు గ్రామానికి చెందిన భాషమొని కిరణ్ కుమార్ (28) , చరకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన నాయిని రామస్వామి (40), మరియు అమ్రాబాద్ మండలం బికె లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన చింతల ఆంజనేయులు (30) మద్యం సేవించి వాహనలు నడుపుతు పట్టుబడినారు వారిపై కేసు నమోదు చేసి కల్వకుర్తి మేజిస్ట్రేట్ ముందు గురువారం హాజరు పరచగా జడ్జి ముగ్గురు వ్యక్తులకు రెండు రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది అని తెలిపారు. ఇకపై ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినచో మైనర్లు వాహనాలు నడిపిన కఠిన చర్యలు తీసుకొనబడును అని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు.

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ మండలం అమరగిరి లో పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ కొల్లాపూర్ "ఎన్ఎస్ఎస్" స్పెషల్ క్యాంప్ ప్రారంభోత్సవం నేడు జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ మార్కపోలోనియస్ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ క్యాంప్ లో చేయదగ్గ పనుల గురించి ఆ గ్రామంలో అభివృద్ధి గురించి మరియు గ్రామస్తులకు ఆరోగ్య, పొదుపు, ప్రభుత్వ పథకాలు, సూచి శుభ్రత మరియు ఇతర పలు అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో "ఎన్ఎస్ఎస్" ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాజు , జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సౌమ్య , పీజీ కళాశాల బోధన మరియు బోధ నేతర సిబ్బంది, బిజెపి కార్యకర్త భరత్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.

ఆరు లక్షలకు జూపల్లి సంత వేలం

నవతెలంగాణ - చారకొండ

మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో మేకల గొర్రెలు సంత వేలం పాట నిర్వహించారు. ఈ వేళ పాటలో ఆరుగురు పాల్గొనగా ఆరు లక్షల ఆరు వేలుకి సూగురి రామస్వామి సంతను దక్కించుకున్నారు. వారికి పలువురు శు భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత,ఎంపీఓ వెంకటయ్య,పంచాయతీ సెక్రటరీ శ్రావణ్ కుమార్, ముస్తఫా ముజ్జు వెంకటయ్య యాదవ్, రాములు యాదవ్, బాల్ రాజ్,కడారి మైబు,ఎండి సిరాజ్,శివ, పరశు రాములు,మహేష్, మల్లికార్జున్, ప్రశాంత్, జూపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



ఉప్పునుంతల : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపాలని చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా ముందస్తుగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజును గురువారం పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలం ఆపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడాన్ని వెంటనే ఆపాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని జైలు నుండి విడుదల చేయాలని, విద్యార్థులపై నిర్బంధం ఆపాలని, విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**నవతెలంగాణ - ఉప్పునుంతల** : హెచ్‌సీయూ 400 ఎకరాల భూమి విషయంలో పోరాడుతున్న బీజేవైఎం నాయకులను గురువారం అరెస్టు చేసి ఉప్పునుంతల మండల స్టేషన్ కు తరలించిన పోలీసులు తన సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు.బీజేవైఎం మండల నాయకుడు రాజు ముదిరాజ్ బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ విధంగా అయితే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి ఇబ్బంది పెట్టారో అంతకంటే ఎక్కువగా ఇబ్బందులు పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అరిచి గగ్గోలు పెట్టినా మీకు ఇప్పుడు అది గుర్తులేదా అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడానికి ఏది పడితే అది అమ్మడానికి సిద్ధమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకింతైన జ్ఞానం ఉందా కేవలం అధికారం నిలుపుకోవడానికి ప్రతిపక్ష నాయకులను అణిచివేయాలని చూస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని బీజేవైఎం మండల నాయకుడు రాజు ముదిరాజ్ అన్నారు.వారితో పాటు శ్రీకాంత్, శివ ముదిరాజ్, శివ, రాకేష్ లు ఉన్నారు.

సన్న బియ్యం పథకం పేజెంట్ గృహాల్లో సంతోషం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

సన బియ్యం పథకం పేరు ఏంటి విగ్రహాల్లో సంతోషం నేలకోలింగాన్ని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రుచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలం కేంద్రంతోపాటు గోరిట గ్రామంలో ఉచిత సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు మేలు కలిగించేలా రూపుదిద్దుకోవాలి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చాం. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు నెలకు సరిపడా నాణ్యమైన బియ్యం ఉచితంగా పొందగలుగుతారు. ఈ పథకాన్ని రైతులకు, వినియోగ దారులకు లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి ఈశ్వర్

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

ఎంగంపల్లి తండాలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి ఈశ్వర్ అన్నారు. పెంట్లవెల్లి మండలంలోని ఎంగంపల్లి తాండ గ్రామంలో గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏంగంపల్లి తాండ గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక సమస్యలను గుర్తించి సమస్యలను ఎంపీడీవో దేవేందర్, పంచాయతీ కార్యదర్శి దామోదర్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ మండలం ఏంగంపల్లి తండా గ్రామంలో నేటికీ ఉధి హామీ పనులు ప్రారంభించకపోవడంతో వ్యవసాయ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. తక్షణమే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



సీపీఐ(ఎం)మండల నాయకులు, గ్రామ ప్రజలు లక్ష్మి, రాంబాయి, భాస్కర్, చిన్న చంద్రశేఖర్, మహేష్, శేషమ్మ, చింటూ, బాలిశ్వర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

నవతెలంగాణ - ఊరుకొండ

నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య సూచించారు. గురువారం ఊరుకొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద అర్హులైన యువతీ, యువకులు ఓబిఎంఎంఎస్ ద్వారా ఆన్ లైన్ లో ఏప్రిల్ 14వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : తాడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశపు హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువ వికాసం పై పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం ఎంపీడీవో ఏ ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం చేపట్టినటువంటి కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించి విధివిధానాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆదేశాల మేరకు గురువారం ఉప్పునుంతల మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగేందర్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకం పై అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



ఏర్పాటు చేశారు. ఈచివరి తేది ఈనెల 14 వరకు ప్రచారం చేయుటకు సూచనలు చేశారు. స్పెషల్ ఆఫీసర్ సూచలు జారీ చేశారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ మోహన్ లాల్, నారాయణ, అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసిన తర్వాత హార్డ్ కాపీలు స్వీకరిం చడానికి తిమ్మాజీపేట ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తిమ్మాజిపేట మండప్రత్యేక కారి రమేష్ కుమార్ తెలిపారు. గురు వారం తిమ్మాజీపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహి ంచారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువతీ యువ కులకు అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో టామ్ టామ్ నిర్వహించి, పెంచిన తేదీని తెలియజేయాలని సూచించారు. ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.in లో దరఖాస్తు చేసుకొని, హార్డు కాపీలను మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో హార్డ్ కాపీలను అందజేయాలని కోరారు. . ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంపీఓ రాములు నాయక్, ఎంఈఓ సత్యనారాయణ శెట్టి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట నియోజకవర్గంలో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో పని చేస్తున్న విలే కరులు ఎలాంటి ఆదాయం లేకుండా నిస్వార్థంగా పని చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధితో పాటు, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా భీష్మరాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. నారాయణపేట ప్రాంత బిడ్డగా ఇక్కడి ప్రజలు, జర్న లిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు కు ప్లాట్లు ఇచ్చే విధంగా భీష్మరాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఎప్పటికి ఎప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ప్రెస్ క్లబ్‌కు టీవీ, కుర్చీలు బహుకరణ..

జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడి టీవీ, కుర్చీలు ఫ్యాను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మధు సూదన్ రెడ్డి, రుద్రా రెడ్డి, తిప్పన్న, శివరాజ్, నరసింహ నాయుడు, వై.సంతోష్, హనుమంతు, అశోక్, నంద కుమార్, చామకూర నగేష్ మరియు వివిధ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ



నవతెలంగాణ - నారాయణపేట

మండలంలోని కోటకొండ గ్రామంలోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని నారాయణపేట ఏఎంసీ చైర్మన్ ఆర్.శివారెడ్డి మాజీ సర్పంచ్ విజయలక్ష్మితో కలసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం ఏ పథకం ప్రవేశ పెట్టాలనుకున్న అది కాంగ్రెస్ ప్రభుత్వమే ముందుగా చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రతి రేషన్ కార్డు (కోపన్) దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బోయ శరణప్ప, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ గోపాల్, మాజీ ఉప సర్పంచ్ నర్సిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కంపెనీలు..
కొనుగోలు కేంద్రాలను పెంచాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జీకే ఈదన్న



నవతెలంగాణ-అలంపూర్

అలంపూర్ మండల పరిధిలో రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసేందుకు గాను పొగాకు కంపెనీలు కొనుగోలు కేంద్రాలను పెంచాలని కంపెనీ యజమానాన్ని సీపీఐ(ఎం) అలంపూర్ మండల కార్యదర్శి జీకే ఈదన్న పేర్కొన్నారు. గురువారం పొగాకు నిల్వలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపు 50 వేల ఎకరాలు పొగాకు పంటను రైతులు సాగు చేశారని, ఐటీసీ, విఎస్టి, జీపీఐ, అలయన్స్ తదితర కంపెనీలు రైతులతో పొగాకు పంటను కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. కంపెనీల భరోసాతో రైతులు పొగాకు సాగు చేశారని, ప్రస్తుతం పొగాకు కొనుగోలు చేయడంలో ఆయా కంపెనీలు అలసత్వం వహిస్తున్నాయని ఆరోపించారు. గురువారం కురిసిన వర్షాలతో రైతులు మరింత ఆందోళనలకు గురవుతున్నారు. ఒకవైపు కంపెనీల నిర్లక్ష్యం మరోవైపు వాతావరణం సహకరించక పోవడంతో పొగాకు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, తక్షణం కంపెనీలు అదనంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో రైతుల నుండి పొగాకు పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కంపెనీల ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం రైతుల పొగాకు నిలువలను పరిశీలించారు.

బాధిత కుటుంబానికి అండగా ..
తలసాని అనిల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు.. మృతి చెందిన బాధిత కుటుంబాలకు జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అండగా నిలబడుతున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడుగుల వీరయ్య(48) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతి చెందిన విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగాపురం శ్రీదర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు, తలసాని అనిల్ రెడ్డి తక్షణ సహాయం కింద మృతుని కుమారుడు అనిల్ కు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా 5వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు నరేష్ యాదవ్, ఏడకుట్ల తిరుపతి యాదవ్, కటిక బాలరాజ్, భాస్కర్, బంగారి, జంగయ్య, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - చారకొండ

మండల పరిధిలోని జేపల్లి గ్రామపంచాయతీ నెమలిగుట్ట తండాకు చెందిన జరప్లావత్ జ్యోతి అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం మున్నా రాథోడ్ ద్వారా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అంత్యక్రియలకు రూ.5000లు అందజేశారు. అదేవిధంగా బీ ఆర్ ఎస్ నాయకులు రాత్లావత్ మున్నాకొర్రవత్ గోపాల్, కేలవత్ శ్రీను, 25కేజీల బియ్యం అందజేశారు.



ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్ట్

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యం తగదని ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా నాయకులు నాయుమ్ అన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల నిర్బంధాన్ని నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఎ నాయకులను మాగానూర్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులూ మాట్లా డుతూ అక్రమా నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సూర్య ప్రకాష్, అంబరీష్, తదితరులు అరెస్ట్‌చేశారు.

వరిధాన్యం కొనుగోళ్లలో ..
నిబంధనలు పాటించాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వరి ధాన్యం (సన్న రకం) కొనుగోలుకు సంబంధించి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించిందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, సన్నరకం కు బదులు దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సంస్థ ఆధ్వర్యంలో రబీ 2024 - 25 కు గాను వరి ధాన్యం కొనుగోలుపై గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం ఎక్స్ రోడ్ దగ్గర గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని సంబంధిత శాఖల అధికారులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా రైతాంగానికి లబ్ధి చేకూర్చాలని కలెక్టర్ సూచించారు. కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో, రూల్స్, గైడ్ లైన్స్ ను అందరూ అమలు చేయాలన్నారు. ఇది సీఎం జిల్లా అని, అధికారులంతా సమన్వయంతో పని చేసి కొనుగోళ్లలో నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకు రావా లన్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లు దొడ్డు రకం వడ్లు వేర్వేరు కౌంటర్లలో కొనుగోలు చేసి, వేరు వేరు రిజిస్టర్ లలో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొన్ని కోట్ల నిధులను కేటాయించి రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తోందని, ఈ విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ఫ్లెక్సీలు, తేమను కొలిచే యంత్రాలు, రిజిస్టర్లు, ముఖ్యంగా ట్యాబ్ లను సిద్ధం చేసుకోవాలని సూ చించారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు ఎలా తీసుకు రావాలో వ్యవసాయ శాఖ అధి కారులు చూసుకుంటారని, కేంద్రంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా గైడ్ లైన్స్ ప్రకారం వడ్లను కొనుగోలు చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి చాలా సమస్యలు ఉంటాయని,కానీ వాటన్ని ంటినీ సమన్వయంతో పరిష్కరిం చుకుంటూ జిల్లా రైతాం గానికి మనం మేలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం ట్రాన్స్ పోర్ట్ పరంగా సమస్యలు ఎదురైనట్లు తన దృష్టికి వచ్చిందని, ఈసారి అలాంటి సమస్యలు ఏమి లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలా కాకుండా కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడితే మనం ఫెయిల్ అయినట్లే అని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పు డు తనిఖీ చేసినా నిబంధనల అమలు కనిపిం చాలన్నారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. మన జిల్లా రైతులకే మనం మేలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో తమ పాన్ గల్ మండలం లోనే అత్యధికంగా వరి సాగు అవుతుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అనేక పథకాలు అమలు చేస్తుందని, రూ. 500 బోనస్ ను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలెమ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రెండు బ్యానర్లు ఏర్పాటు చేసి, సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేయాలన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తే తేమశాతం పరిశీలించిన తర్వాత నిర్వాహకులు గన్ని బ్యాగులను ఇస్తారని, అక్కడే తూకాలు చేయిస్తారని చెప్పారు. కేంద్రాలలో 500 బస్తాలు నిల్వ కాగానే లారీలను తెప్పించుకొని ఆ బస్తాలను లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. అవగాహన సదస్సులో అర్థం కాని విషయాలు ఏమైనా ఉంటే

మళ్లీ శాఖ పరంగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదు లు, డీ.ఎస్.పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో మేఘా గాంధీ, డీఆర్డీఓ మొగులప్ప తమ తమ శాఖలకు సంబంధించిన విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ చందర్ నాయక్, డీసీ ఓ శంకరా చారి, డీఎమ్ఓ బాలా మణి, స్థానిక మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, దామర గిద్ద విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, అన్ని మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, ఐకేపీ అధికారులు, ఏవోలు, ఏఈఓ లు, కొను గోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





నత్తనడకన 'ఉపాధి' పనులు

- సిబ్బంది కొరత
- పట్టించుకోని అధికారులు
- అయోమయంలో ఉపాధి కూలీలు
- సిబ్బందిని నియమించాలని కూలీల వేడుకోలు



నవతెలంగాణ - క్రిష్ణా

గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకులు, టీఏలు, ఏపీవో, ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్ లేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఉపాధి హామీ పథకంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. దీంతో పనులు కల్పించడంలో అధికారులు విఫల మయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. ఉపాధి పనులు లేకపోవడంతో చాలామంది ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నట్లు సమాచారం. అయితే మండలంలో ఉపాధి హామీ పథకంలో సిబ్బంది లేక అనుకున్న స్థాయిలో ఉపాధి హామీ పథకం పనులు జరగట్లేదని స్థానికులు , కూలీలు పేర్కొంటున్నారు. ఉపాధి పనుల కల్పన పర్యవేక్షణ కొలతల ప్రక్రియ ఆన్‌లైన్‌లో కూలీలు నమోదు, వేతనాల చెల్లింపులు వంటి పనులకు సిబ్బంది అవసరం. అయితే ఈజీఎస్‌లో సిబ్బంది లేక పనులు సరిగ్గా నడవక క్షేత్రస్థాయిలో పనులు కల్పించక నత్తనడకన ఉపాధి హామీ పథకం కొనసాగుతోంది. ఉపాధి హామీ పథకంలో అనేక పనులు చేపట్టే అవకాశం ఉంది, రోజు వారీగా పనులకు వచ్చే కూలీలకు చెల్లింపులు సమన్వయం చేయడం పరిపాలన బాధ్యతలు ఏపీఓలు కూలీలతో కొలతల ప్రకారం పని చేయించడం, వివరాలు రికార్డు చేయడం, ప్రస్తుతం ఆయా పోస్టులలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేక అనుకున్న స్థాయిలో పనులు జరగట్లేదని మండల కార్యాల యంలో కేవలం 13 గ్రామ పంచాయతీలకు నలు గురే ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. మిగతా గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లకు అర్హత ఉన్నా కొందరు ఇంకా సీనియర్ మెట్లుగానే పని చేస్తున్నారు. ఈ నెల నుంచి జూన్ వరకు ఉపాధి హామీ పనులు జోరుగా సాగే అవకాశం ఉంది. అయితే సిబ్బంది కొరతతో అనుకున్న స్థాయిలో పనులు జరగడంలేదని కూలీలు అంటున్నారు. మండలంలో 13 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 6253 జాబ్ కార్డులు ఉన్నాయి 9532 మంది కూలీలు ఉండగా కేవలం రోజుకు 500 మంది నుంచి 600 మంది కూలీలు మాత్రమే పనులు చేస్తున్నారు. మండలానికి ఏపీవో లేక, ఫీల్డ్ అసిస్టెంట్ లేక సరిపడా టీఏలు లేక, అతి ముఖ్యంగా కూలీలు చేసిన పనులను ఆన్‌లైన్లో నమోదు చేయడానికి కంప్యూటర్ ఆపరేటర్ లేక మండలంలో ఉపాధి పథకంలో సిబ్బంది కొరత నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ పథకంలో నెలకొన్న సిబ్బంది కొరతను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సిబ్బంది నియమకానికి అధికారులకు నివేదించాం..



మండలంలో ఖాళీగా ఉన్న ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ ల భర్త కోసం జిల్లా అధికారులకు నివేదిక అందించాం. సిబ్బంది కొరత ఉంది, ఉన్న సిబ్బందితోనే కూలీలకు ఇబ్బంది లేకుండా పనులను కొనసాగిస్తున్నాం.

- ఎంపీడీవో. జానయ్య

ఉపాధి పనుల్లో ఇబ్బందులు..



గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లేక మండలంలో కంప్యూటర్ ఆపరేటర్ లేక మస్టర్లు, చేసిన పనిని నమోదు చేయ డానికి ఎవర్ని అడగాలో తెలియడంలేదు. పని ప్రదేశంలో పలు ఇబ్బందులు ఎదు ర్కొనే పరిస్థితి నెలకొంది. పని చేయడం మానుకోవాలని అనుకుంటున్నా.

- బస్వరాజ్. వనసేవక్ , ముడుమల్ గ్రామం.

రాజీవ్ యువ వికాసం పథకంపై ..
విస్తృత ప్రచారం చేయాలి

- మండల స్పెషల్ ఆఫీసర్ నాగేందర్

ఉప్పునుంతల : జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆదేశాల మేరకు గురువారం ఉప్పునుంతల మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగేందర్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకం పై అన్ని గ్రామ పంచా యతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాజీవ్ యువ వికాసం పథకం గురించి ప్రతి గ్రామాల్లో టామ్ టామ్ వేయించడం, పథకంపై ప్రతి ఇంటికి సమాచారం వెళ్ళే విధంగా ప్రచారం చేయుటకు, మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అట్టి ప్రతని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రంలోని సమర్పించుటకు తెలిపారు. ఇట్టి పథకంలో దఖాస్తు చేసుకొనుటకు చివరి తేది ఈనెల 14 వరకు ప్రచారం చేయుటకు సూచనలు చేశారు. స్పెషల్ ఆఫీసర్ సూచలు జారీ చేశారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ మోహన్ లాల్, %పీఉ% నారాయణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.



వృద్ధురాలి మెడలో నుంచి..
బంగారు గొలుసు చోరీ

- కేసు నమోదు

నవతెలంగాణ - తెలకపల్లి

వృద్ధురాలు మెడల నుంచి గుర్తుతెలియని దుండగుడు మెడలో ఉన్న బంగారు గొలుసు చోరీ చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్ఐ టీ. నరేష్ అందించిన వివరాల ప్రకారం .. మండలపరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు తూముల వెంకటమ్మ(75) తన కుమారుని కూతురు శైలజను అదే గ్రామానికి ఇచ్చి వివాహం చేయగా వారి ఇల్లు గ్రామంలోని పెద్దూరు బాటకు దూరంగా ఉండడంతో మనవరాలి కుమారునికి ఆరోగ్యం బాగాలేనందున తను ఈ నెల 2న తన మనవరాలు కుమారుని చూడడానికి ఉదయం 11 గంటలకు వెళ్లి చూసి మరల తన ఇంటికి మధ్యాహ్నం1:30 గంట సమయంలో వస్తుండగా గ్రామంలోని స్మశాన వాటిక దగ్గరికి వచ్చేసరికి గుర్తు తెలియని కారులో వచ్చిన వ్యక్తి వృద్ధురాలి మెడలో ఉన్న రూ.25వేల విలువ చేసే బంగారు గొలుసు లాక్కొని పారిపోయినట్లు తెలిపారు. బాధితురాలు గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన బండి మీది చిన్నయ్య ఇటీవల యాక్సిడెంట్ జరిగి ప్రాణాపాయ పరిస్థితిలో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయాన్ని టీపీసీసీ సభ్యుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు దృష్టికి గ్రామ సర్పంచ్ నాగమ్మ కురుమయ్య తీసుకువెళ్లగా చొరవ తీసుకొని అయన మంత్రి జూపల్లి కృష్ణారావు తెలియపరచగా ఆయన వెంటనే స్పందించి బాధితుడు చెన్నయ్యకు మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 34000 సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కును మంజూరు చేయించారు. అట్టి చెక్కు నువ్వు ముష్టిపల్లి మాజీ గ్రామ సర్పంచ్ భక్తుల నాగమ్మ కుర్మయ్య , ఎంపీటీసీ తలారి కాజా పెద్దకొత్తపల్లి మండల కో ఆప్షన్ ఎండి రజాక్ వాటిని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల కు చెక్కును అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మార్గంబావి రాజయ్య బండమీది గణేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు రెండెద్దులు మృతి

నవతెలంగాణ - గట్టు

పిడుగుపాటుకు రెండు ఎద్దులు మృతిచెందిన సంఘటన గట్టు మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రా నికి చెందిన సరబ్బాయి సిద్ధప్పకు చెందిన రెండు ఎద్దులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంపడి రెండు ఎద్దులు మృతి చెందాయి. మృతి చెందిన ఎద్దుల విలువ దాదాపు లక్ష రూపాయలు పైగా ఉంటుందని రైతుకుటుంబ సభ్యులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.



కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి, మల్దకల్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మీ చెక్కులను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఈ కళ్యాణలక్ష్మీ, డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియో గించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, నాయకులు ఉరు కుందు, భాస్కర్ రెడ్డి, నవీన్ రెడ్డి, చంద్రశేఖర్, నారాయణ, యుగంధర్ గౌడ్, టీచర్ గోవిందు, మల్లేష్ గౌడ్, నర్సింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు

- అధ్యక్షుడిగా గవ్వల శ్రీనివాసులు ఎన్నిక



నవ తెలంగాణ-అలంపూర్

అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలను గురువారం ఎన్నికల అధికారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల్లో మొత్తం 22 ఓట్లు ఉండగా అధ్యక్షుని ఎన్నికకు నిర్వహించిన ఓటింగ్లో 21 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షునిగా పోటీ చేసిన గవ్వల శ్రీనివాసులు కు 14 ఓట్లు పోలింగ్ కాగా, సురేష్ కుమార్కు 6 ఓట్లు పోలైనట్లు,1 చెల్లని ఓటుగా నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గవ్వల శ్రీనివాసులు 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. మిగతా స్థానాలకు ఏకగ్రీవంగా కేవీ. తిమ్మారెడ్డి వైస్ ప్రెసిడెంట్ గా, నరసింహ ప్రధాన కార్యదర్శిగా, కే.వేణుగోపాల స్వామి జాయింట్ సెక్రటరీగా, ఏ. మధు స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా, వి.నాగయ్య లైబ్రేరియన్ గా గెలుపొందారని తెలిపారు. తమ గెలుపునకు సహకరించిన సహచర న్యాయవాదులకు అధ్యక్షునిగా ఎన్నికైన గవ్వల శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని.. సద్వినియోగం చేసుకోండి

- జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎంపీ.రమేష్ బాబు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కమ్యూనిటీకి చెందిన యువత స్వయం ఉపాధి వ్యాపారాలను ప్రారంభించడంలో సాధికారత కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎం.పీ.రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన క్రైస్తవులు ఈ నెల 14 వరకు https://tgobmmanew.cgg.gov.in వెబ్సైట్ ద్వారా రఖాస్తు చేసుకోవాలని అన్నారు. వీరికి స్వయం ఉపాధి వ్యాపారా లను ప్రారంభించడానికి గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు ఆర్థిక సహాయం , 70నుంచి 100శాతం వరకు సబ్సిడీలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డు,ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, పట్టదారు పాస్ బుక్ (నీటిపారుదల సంబం ధిత పథకాలకు), పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్, (ట్రాన్స్ పోర్ట్ సెక్టార్), సదరం సర్టిఫికెట్, కులధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువకరణ పత్రం, బీసీ సీ సర్టిఫికేట్/ బాప్టిస్మం సర్టిఫికెట్లతో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో .. 453 ఎకరాల భూములను విక్రయించారు

- మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను



నవ తెలంగాణ - గట్టు

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 453 ఎకరాల ప్రభుత్వ భూములు అడ్డగోలుగా విక్రయించింది మీరని, ఇలాంటి వీడియోలని మార్ఫింగ్ చేసి విద్యార్థులకు లేనిపోని గొడవలు లేపుతున్నది మీరు కాదా.. అని జోగులాంబ గద్వాల జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను ప్రశ్నించారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, మౌలిక సదు పాయాల సంస్థ (టీజీఐఐసీ), హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో హైదరాబాద్లో వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను వేలం వేశారని, టీజీఐఐసీ ద్వారా రాయదుర్గం, ఖానా మెట్, మణికొండ, నార్సింగి వంటి అత్యంత విలువైన ప్రాంతాల్లోని దాదాపు 500 ఎకరాల భూమిని, హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో కోకాపేట్, ఖానా మెట్, రాజేంద్రనగర్, బుద్వేల్, బాచుపల్లి, తొర్రూర్, బహదూర్ పల్లి, కుర్మల్గూడ, తుర్కయాంజల్, మేడిపల్లి, కవాడిపల్లి, షాబాద్, ఉప్పల్ భగాయత్లలో మరో 500 ఎకరాలకు పైగా భూములను విక్రయించారన్నారు 2021లో కోకా పేట లో 65 ఎకరాల భూమికి వేలంలో రూ.2,729 కోట్లు వచ్చాయని, ఖానా మెట్లో 24 ఎకరాల భూమిని వేలం వేసి రూ.వెయ్యి కోట్లకు పైగా సమకూర్చుకున్నారన్నారు. బుద్వేల్, రాజేంద్రనగర్లో 100 ఎకరాలతో రూ.3,625 కోట్లు, కోకాపేట్ నియోపోలిస్లో 45.33 ఎకరాలతో రూ. 3,319.60 కోట్లు, బాచుపల్లి లో రూ.111 కోట్లు, తొర్రూర్లో రూ.400 కోట్లు మేర వచ్చినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయని అన్నారు. కోకాపేటలోనే ఎకరం రూ.100 కోట్లు పలకడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ స్థాయి లో ప్రభుత్వ భూములను అమ్మిన కేసీఆర్ సర్కారుపై అప్పట్లో తీవ్ర విమర్శలు లేకపోలేదని అన్నారు. 'పడావుపడ్డ భూములను విక్రయించి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తప్పేముంది?' అని అప్పట్లో మాజీ సీఎం కేసీఆర్ పలుమార్లు కౌంటర్ ఇచ్చారన్నారు. తీరా ఇప్పుడు కోర్టు ద్వారా న్యాయంగా దక్కిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని కూడా బీఆర్ఎస్ తప్పుపట్టడం అర్థంలేదని అన్నారు. వెయ్యి ఎకరాలకు పైగా భూములు అమ్ముతున్నా చోద్యం చూసిన బీజేపీ పెద్దలు ఇప్పుడు కాంగ్రెస్సర్కారుపై మాత్రం హెచ్సీయూ స్టూడెంట్లతో కలిసి ఏకంగా ఉద్యమమే చేస్తున్నారన్నారు . విద్యార్థులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారే తప్పా విద్యార్థులకు ఎప్పుడు కూడా నష్టం కలిగించేది కాదని, ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులారా ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, ఇది కేవలం రాజకీయ నాయకులు తమ స్వార్థం కొరకు రాజకీయంగా మాత్రమే విద్యార్థులను ఇందులోకి లాగుతున్నారన్నారు. ఇలాంటి పుకార్లను ఇలాంటి వాళ్లను నమ్మవద్దు అని హితవు పలికారు.

అకాల వర్షం..

- నేలరాలిన మామిడికాయలు
- నేలమట్టమైన వరిపొలాలు



నవతెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.దీంతో మండలంలోని తదితర గ్రామాలలోని మామిడి తోటలో మామిడికాయలు నేలరాలాయి. వరి పొలాలు గాలివానకు నేల మట్టమయ్యాయి. దీంతో భారీ నష్టం జరిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నెలాఖరు వరకు ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎల్ఆర్ఎస్ స్కీం కింద ప్లాట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దాన కిషోర్ జీఓ ఎంఎస్ నెం. 182ను జారీ చేశారు. గత నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎస్ఆర్ఎస్ ఫీజును 25 శాతం రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు విధించినట్లు పేర్కొన్నారు. తాజాగా ఆ గడువును ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్లాట్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను సమర్థంగా మెరుగుపర్చాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పురుషుల, మహిళల వార్డులు, ఐసీయూ, పిల్లల విభాగం, రేడియాలజీ ల్యాబ్, అత్యవసర చికిత్స విభాగం, ఫిజియోథెరపీ కేంద్రం, ఆసుపత్రి పరిసరాలు తదితర విభాగాలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూ.డీ.ఐ.డీ సదరం క్యాంప్ కోసం స్థలాన్ని పరిశీలించి, నిర్మాణ ఖర్చు,అంచనా వ్యయం, అవసరమైన పరికరాల వివరాలు తెలుసుకున్నారు. లేఅవుట్ మ్యాప్, అపికేషన్ వివరాలను సమీక్షించి,21 వైకల్యాల ప్రామాణిక పరికరాల జాబితా,సివిల్ మౌలిక సదుపాయాల వివరాలతో నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. రేడియాలజీ ల్యాబ్లోని సీటీ స్కాన్, ఎక్స్-రే,మ్యామోగ్రఫీ,ఈసీజీ,2డి ఎకో, ఫిజియోథెరపీ తదితర విభాగాలను పరిశీలించి, మెషీన్ల పని తీరు, అందుబాటులో ఉన్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సీటీ స్కాన్ యంత్రాన్ని తక్షణమే ప్రారంభించేందుకు అవసరమైన సాంకేతిక, మౌలిక వనరులు సమకూర్చాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ద్వారా మ్యామోగ్రఫీ వంటి సేవలపై అవగాహన

కార్యక్ర మాలను నిర్వహించాలని అన్నారు. డాక్టర్ల హాజరు ఖచ్చి తంగా సమయానికి ఉండాలని, ప్రతి నెలా డాక్టర్ల హాజరు వివ రాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆస్పత్రి లో అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. క్యాజువాలిటీ వార్డులోని అవుట్ పేషెంట్, రిఫరల్ రిజిస్టర్లు పరిశీలించి, రోగులకు ఆస్పత్రిలోనే అన్ని సేవలు అందేలా, ఇతరత్రా ప్రాంతాలకు రిఫరల్స్ తగ్గించేలా చూడాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో రోగులు, తమ కుటుంబ సభ్యులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు తగిన బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేసి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీ.ఎం.హెచ్.ఓ సిద్దప్ప , ఆస్పత్రి సూపరింటెండెంట్ ఇందిర, టీ.ఎస్.ఎం.ఐ.డీ.సీ ఈ.ఈ జైపాల్రెడ్డి, ఏడీఏ రమేశ్ బాబు, వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడులపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి

- పిల్లలను రక్షించుకోవడం అందరీ బాధ్యత
- పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- భ రోసా సెంటర్ అనుబంధ శాఖల అధికారులతో సమావేశం
- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వేధింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, బాలలకు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సెలింగ్, సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు సత్వరమే అందించాలని, అలాగే వేధింపులకు గురైన బాదితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు భరోసా లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కేంద్రంలో సేవలు అందిస్తున్న భరోసా సెంటర్ విధి విధానాలు, లక్ష్యాలు, ఉద్దేశం తదితర అంశాలపై జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశపు హల్లో పోలీస్ అధికారులతో, భరోసా సెంటర్, అనుబంధ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో, ఎన్జీఓస్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు రక్షణగా పిల్లల పై జరిగే లైంగిక దాడుల నివారణ, నిరాదారణకు, దాడులకు గురైన మహిళలకు, బాలలకు అండగా ఉండడమే లక్ష్యంగా జిల్లాలో భరోసా సెంటర్ సేవలు అందించాలని, లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలికలు, బాలలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసేటట్లు ప్రజలకు సంబంధిత శాఖల వారు అవగాహన కల్పించి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలోప్మెంట్, అత్యాచారం, బాలలపై లైంగిక వేధింపులు, దాడులు లాంటి కేసులు నమోదైనప్పుడు బాధితులను భరోసా సెంటర్ కు వెంటనే పంపించి స్టేట్మెంట్ రికార్డ్ చేయాలని, ప్రతి కేసుకు, ఫిర్యాదుకు భరోసా ఆన్లైన్ నంబర్ ఇవ్వాలని అన్నారు. అక్కడ మెడికల్, న్యాయ సలహా, వైద్యం, కౌన్సెలింగ్, సైకాలజికల్ సపోర్టు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట బాధితులకు కల్పించడంతో పాటు కేసు ముగిసే వరకు సపోర్ట్ పర్సన్, లీగల్ అడ్వైసర్ అందుబాటులో ఉంటూ బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉండాలనీ అన్నారు. బాధితులకు నేషనల్ మినరల్ ఫండ్ ద్వారా చదువు, వైద్యం ఇతర అవసరాలను సైతం తీర్చడం జరుగుతోందని, స్థానిక ఆస్పత్రి సహాయంతో ఇన్ పేషెంట్ విభాగంను ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. భరోసా లైన్ డిపార్ట్మెంట్స్, ఎన్జీఓస్లు సమన్వయంతో పని చేస్తూ బాధితులకు సెల్టర్ సైతం ఇవ్వడం జరుగుతోందన్నారు. భరోసా సెంటర్, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంగా పని చేయాలని, మానవ అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక దాడులను నివారించాలని అన్నారు. భరోసా సెంటర్ పని తీరు, విధి విధానాలపై అధికారులకు అవగాహన కల్పించడంతో పాటు తదితర శాఖల వారు భరోసా సెంటర్ కు అదించాల్సిన సపోర్ట్ను వివరించారు. బాలికలపై భౌతిక దాడులను, అత్యాచారం దాడులను అడ్డుకోవడంలో పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. చిన్నారులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. వేధింపులకు సంబంధించి బాదితులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కోరారు.భరోసా సెంటర్కు జిల్లా స్థాయిలో అన్ని విభాగాల వారు అనుబంధంగా ఉంటూ సపోర్ట్ ఇవ్వాలని అన్నారు. ఎలొప్ మెంట్ కేసులు జరుగకుండా, వాటి వల్ల జరిగే నష్టాల పై ముందుగానే ప్రజలకు , పిల్లల తల్లి దండ్రులకు, పాఠశాలలు , కళాశాలలో కూడా అన్ని శాఖల వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచాలని అన్నారు. భరోసా సెంటర్ నిర్వహణలో పోలీస్ , లైన్ డిపార్ట్మెంట్స్ శాఖల రోల్ను తెలిపారు. భరోసా సెంటర్కు సంబంధించి ఫోక్సో యాక్ట్ చట్టం లో కేసు నమోదు అయినప్పుడు భరోసా సెంటర్లో బాధితుల స్టేట్మెంట్ రికార్డ్ చేయడంతో పాటు ఎస్ఓపీను అనుసరించి పోలీస్ అధికారులు విచారణ చేసే క్రమంలో టెక్నికల్, తదితర సాక్ష్యాలను కలెక్ట్ చేసి పకడ్బందీగా చార్జిషీట్ వేయడం ద్వారా నిందితులకు శిక్ష పడే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో మహిళలు, బాలికలు ,బాలలపై లైంగిక దాడులు అరికట్టేందుకు మనమందరం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొంటూ బాధ్యతగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ వై మొగులయ్య, అలంపూర్, గద్వాల్ , శాంతి నగర్ సీఐలు రవి బాబు, టంగుటూరి శ్రీను, టాటా బాబు,ఏపీపీ రేచల్ సంజన , డీడబ్ల్యూఓ సునంద, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ సహా దేవుడు, భరోసా ఇన్చార్జి ఎస్ఐ స్వాతి, సీడబ్ల్యూసీ మెంబర్ శైలజ, డీసీపీఓ నరసింహ, ఎల్సీపీఓ శివయ్య ఆర్ఎంఓ వృశాలి, ఎన్జీఓస్ సాయి కుమార్, గిరిబాబు, సఖి సెంటర్ ఇన్చార్జి శోభ , భరోసా కో ఆర్డినేటర్ శివాని, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, ప్రొహిబిషనరీ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదకుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం

- త్వరలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు
- ఎమ్మెల్యే కృష్ణమోహన్రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ కానుకగా పేదల కోసం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. గురువారం నుంచి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, అధికారులచే రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ నిర్వహించారు. ఇందులో భాగంగా జిమ్మి చేడు 4,5 వార్డ్ లోని రేషన్ షాపులో ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1983 సంవత్సరం మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారకరామారావు పేద ప్రజల ఆకలిని తీర్చాలనే దూరదృష్టితో ఆలోచించి రేషన్ షాపు ద్వారా రెండు రూపాయలకే బియ్యాన్ని పంపిణీ చేశారని, నేడు ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం నేతృత్వంలో దేశంలో ఎక్కడలేని విధంగా చారిత్రాత్మకమైన విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే రైతుల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి బియ్యంగా తయారు చేసి రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల్లో ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆరు కిలో ల చొప్పున కుటుంబంలో ఎంతమంది ఉంటే అంత మందికి ఈ అవకాశాన్ని కల్పించడం జరుగు తుందన్నారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గ్రహించి ఈ బియ్యాన్ని మీ కుటుంబ సభ్యులతో సద్విని యోగం చేసుకోవాలని, విక్రయ దారులకు బియ్యం బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం వల్ల ప్రభుత్వ ధనాన్ని వృథా చేసినవారవుతారన్నారు. త్వరలోనే ప్రజలందరికీ ప్రజా పాలనలో నమోదు చేసుకున్న వారికి నూతన కొత్త రేషన్ కార్డుల మంజూరైన వారికి త్వరలోనే వారికి కూడా రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకట్రాములు, జిల్లా రైతు సమితి మాజీ చైర్మన్ చెన్నయ్య , జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్ మురళి, మాజీ ఆలయం కమిటీ చైర్మన్ సతీష్, ఆలయ కమిటీ డైరెక్టర్స్ వెంకటేష్, తహసీల్దార్, నాయకులు రమేష్ రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్, గంగాధర్ గౌడ్, రాయుడు, రవి, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - గట్టు

సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ కానుకగా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.గురువారం ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, అధికారులచే రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేశారు. అందులో భాగంగా గట్టు 1.2.3 లోని రేషన్షాపుల్లో ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు , తహసీ ల్దార్ సలీముద్దీన్ , కాంగ్రెస్ నాయకులు చేతులు మీదుగా పేద ప్రజలకు సన్న బియ్యం ఉచితంగా పంపిణీ ప్రారంభించారు. అలాగే మండలంలోని బలిగేరా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్న బియ్యంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. త్వరలోనే అర్హులైన వారికి నూతన రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఉప తహ సీల్దార్ విజయ్ ఆరే రాజు , నాగిరెడ్డి , కాంగ్రెస్ నాయకులు పీ. రామకృష్ణారెడ్డి , మాజీ సర్పంచ్ జీ మోహన్ గౌడ్ , హనుమంత్ రెడ్డి , జీ బజారి, జీ. రాజు నాగిరెడ్డి, వెంకట్రాములుగౌడ్, గట్టు తిమ్మప్ప , కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ నాయుడు, రమేష్, కృష్ణారెడ్డి, దుర్గా, రాజు, సురేష్, సుధారాషన్, డీలర్ భాస్కర్ రేషన్డీలర్స్, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

20న పాగుంటకు మందకృష్ణ మాదిగ రాక



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్. అంబే ద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈ నెల 20న ఆదివారం పాగుంట గ్రామానికి విచ్చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు మందకృష్ణ మాదిగ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వివాహ వేడుకల్లో .. బండ్ల సాయి సాకేత్రెడ్డి



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మండలంలోని కుర్తిరావల్ చెర్వు గ్రామానికి చెందిన వారి వివాహ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పెద్దపల్లి అజయ్, నాగర్ దొడ్డి సవారీ, మన్నాపురం మహబూబ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేష్, ఆయా గ్రామాల నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్యూ నాయకుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ - గట్టు

హెచ్సీయూ భూములను కాపాడాలని పీడీఎస్యూ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో హైదరాబాద్ సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు హాలీంపాషను ముందస్తుగా అరెస్ట్ చేసి గట్టు పోలీస్స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హెచ్సీయూ భూములను వేలం వేయటాన్ని విరమించుకోవాలని, వెంటనే ఆ భూములను హెచ్సీయూ పేరిట రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. అక్రమంగా విద్యా ర్థులపై లాఠీ చార్జీ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ యూనివర్సిటీ ఓయూ అప్రజాస్వామిక సర్క్యులర్ను వెనక్కి తీసుకోవాలన్నారు. యూనివర్సిటీలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్ప టానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో గట్టు మండల అధ్యక్షుడు రామిరెడ్డి, చిన్ని తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని దాసరపల్లి గ్రామానికి చెందిన పూజారి సుంకన్న మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డి వారి స్వగృహానికి చేరుకొని కుటుంబ సభ్యు లను పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ కుటుం బానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చా రు. ఆయన వెంట మాజీ సర్పం చ్లు భరత్ రెడ్డి, మహబూబ్ , మాజీ ఎంపీ టీసీ వెంకటన్న, యువ నాయకులు పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
శుక్రవారం | ఏప్రిల్ 4.2025 | www.navatelangana.com

భవన నిర్మాణ కార్మికులకు రూ. 5వేలు పెన్షన్ ఇవ్వాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మికుల సమావేశం బిరుదు బంగారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మారేడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి రూ. 5వేలు పించన్ ఇవ్వాలని కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు సబ్సిడీ లోన్లు ఇచ్చి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని మ్యారేజ్ గిఫ్ట్ కింద లక్ష రూపాయలు ఇవ్వాలని డెలివరీ ఖర్చుల కింద 50 రూపాయలు ఇవ్వాలని వన నిర్మాణ కార్మికులకు డబల్ బెడ్ రూమ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ హాస్పిటల్ లో వైద్య సదుపాయం కల్పించాలని వివిధ అంశాల పైన జరగబోయే ఈనెల 9న జిల్లా రెండవ మాహసభలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ చిన్నపాగ శ్రీనివాసులు కోకన్వీనర్ వెంకటస్వామి భవన నిర్మాణ కార్మిక సంఘం పోరెడ్డిపల్లి గ్రామ నాయకులు తాతన్న, జెట్టి శ్రీను బాలస్వామి, హుస్సేన్, రాములు,శివ నరసింహ, పెంటయ్య, పులగిరి గ్రామ మేస్త్రీలు, పాల్గొన్నారు.

పూలే విగ్రహావిష్కరణకు నీలం మధు ముదిరాజ్ కు ఆహ్వానం



నవతెలంగాణ - బిజినేపల్లి

మండల కేంద్రంలో ఈనెల 9న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో భాగంగా పూలే విగ్రహా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని నీలం మధు ముదిరాజ్ను బీసీ సంఘం నాయకులు ఆహ్వానించినట్లు తెలిపారు. గురువారం పటాన్ చెరువులో నీలం మధు ముదిరాజ్ను ఆయన స్వగృహంలో కలిసి పూలే విగ్రహా ఆవిష్కరణకు ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానిం చినట్లు దళిత బహుజన సంఘాల నాయకుడు మంగి విజయ్, విగ్రహా అవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ తెలిపారు. బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకరావడానికి జీవితాన్ని దారబోసిన మహనీయుడి విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని నీలం మధు ముదిరాజ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇవ్వడంతో ఆయనకు మండల బీసీ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు. అహ్వానించిన వారిలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంత్ గౌడ్, శాలివాహన సంఘం జిల్లా నాయకుడు ఊర్కొండ రఘుబాబు, మత్స్యకార సహకార సంఘం మండల అధ్యక్షుడు తుమ్మల అల్లోజీ, బీసీ సంఘం సభ్యులు శ్రీనివాసులు, శంకర్ గౌడ్, గంగమోని శివ, సిద్ధుల శివ తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం.

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొల్లాపూర్ నందు ప్రిన్సిపాల్ ఎం. ఎన్. ఉదయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బంది(బోధనా మరియు బోధనేతర) స్వచ్ఛందంగా విరాళాలు అందజేసి, విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వేసవికాలంలో పరీక్షలు సమీపిస్తున్నడంతో విద్యార్థులు అర్ధ ఆకలితో పాఠాలపై శ్రద్ధ నిలుపుకోలేకపోవడాన్ని గుర్తించి, మా సిబ్బంది అందరి సామూహిక కృషి వల్ల, పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ, అన్నం, పప్పు, కూరగాయలు మరియు సాంబార్ తో తాజా మరియు రుచికరమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పెట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే వారు విద్యలో రాణించగలరని, వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుంచి వచ్చి ఈ ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు సుమారు ఒక నెలపాటు మధ్యాహ్న భోజనం ద్వారా పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా, వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు ఈ కార్యక్రమం పై హర్షం వ్యక్తం చేస్తూ మధ్యాహ్న భోజనం వల్ల మేము ఆకలి గురించి ఆలోచించకుండా చదివిపై దృష్టి పెట్టి ,మంచి మార్కులు సాధించుకుంటామని, సిబ్బంది సహకారం మాకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని కొనియాడారు. ప్రిన్సిపాల్ నేతృత్వంలో సిబ్బంది సహకారంతో నడిచే ఈ మధ్యాహ్న భోజన పథకం విద్యారంగంలో ఒక కొత్త వరవడిని సృష్టిస్తూ గ్రామీణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుని అందిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి. వెంకటయ్య, అధ్యాపకులు డాక్టర్ సి.రమేష్ కుమార్ ఎం కురుమయ్య, డాక్టర్ ఎం విష్ణు ,సోఫీ పాషా, శివుడు కేశవులు, బాలరాజు, బాలు, అనిత, మౌనిక బోధనేతర సిబ్బంది బాలయ్య, వనజకుమారి తిరుపతయ్య ,మల్లికార్జున్, భాష వెంకటస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ, టన్నెల్ పనులు వేగవంతం

నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్ఎల్‌బీసీ, టన్నెల్ పనులు వేగవంతం చేస్తున్నామని అధికారులు తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట లోని ఎస్ఎల్ బీసీ టన్నెల్‌ను ఆదికారులు సందర్శించారు. సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్ఎల్ బీసీ సొరంగంలో ప్రమాదం జరిగిన రోజు నుండి (ఫిబ్రవరి 22) నేటి వరకు (ఏప్రిల్ -2) జరుగుతున్న సహాయక చర్యల గురించి ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మంత్రికి వివరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బందాలు నిష్ణాతులైన అధికారులు, నాగర్ కర్నూలు జిల్లా యంత్రాంగం, నిర్విరామంగా తమ సేవలను అందిస్తూ సహా యక చర్యలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదస్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించిన అనంతరం వారి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. మరో 105 -110 మీటర్ల మేర త్రవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాళ్లు, మట్టి, బురద, కారణంగా సహాయక చర్యలకు అడ్డంకి ఏర్పడినట్లు తెలిపారు. గడచిన 40 రోజులుగా సుమారుగా 700-800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు రాత్రి అధికారుల పర్యవేక్షణలో పనిచేశారు. ప్రస్తుతం సుమారుగా 550-560 మంది అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. టన్నెల్ లో భారీ డ్రిల్లింగ్ యంత్రానికి ఇనుము, ఇతర వస్తువులు అతుక్కుపోవడం వలన అక్కడ బురద తొలగింపు కష్టసాధ్యంగా ఉందన్నారు.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన సహాయక చర్యలు చేపట్టేవారికి ఏ



విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డాక్టర్ హరీష్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డిఆర్ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, హైడ్రా అధికారి జయప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాసులు,ర్యాట్ హెూల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, జిఎస్ఐ అధికారులు రాజశేఖర్, కడవర్ డాగ్స్ ప్రతినిధి ప్రభాత్, జెపి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండో భద్రాద్రి కి ఆదరణ కరువు

- వందల ఎకరాల భూములున్న అభివృద్ధి శూన్యం
- వందల ఏళ్ల క్రితమే ఏకశిలా పై సీతారామచంద్రస్వామి విగ్రహాలు
- అభివృద్ధికి నోచుకోని శిరసనగండ్ల ఆలయం
- శిరసనగండ్ల ఆలయ అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్నికి డిమాండ్

నవతెలంగాణ - చారకొండ

బ్రహ్మోత్సవాల్లో భాగంగా దండోరా వేసిన వారు విశ్రాంతి తీసుకునేందుకు చాపల గుండు వద్ద నిర్మించిన గదులు, భక్తులు నడుచుకుంటూ వెళ్లే మెట్లు కూడా శిథిలావస్థకు చేరాయి ఆలయానికి దక్షిణ భాగంలో ఉన్న కోనేరు సమీపంలో రాతిబండపై ఉన్న రాములోరి పాదాలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయింది బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు విశ్రాంతి తీసుకోవడానికి గదులు లేవు. ఈ ఆలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని భక్తులు కోరుతున్నారు

ప్రతి ఏటా శ్రీరామనానికి బ్రహ్మోత్సవాలు

ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో శ్రీరామనవమిని



పురస్కరించుకొని దేవదాయ, ధర్మదాయ శాఖ ,ఫౌండరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 రోజులపాటు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు ఉమ్మడి జిల్లా నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి

రాష్టంలోనే రెండో అపర భద్రాదిగా పేరుగాంచిన శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉంది. నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలం శిరసనగండ్ల గ్రామ పంచాయతీలోని అయోధ్య నగర్ (గుట్ట) 14వ శతాబ్దం రాచకొండ పద్మనాయకుల కాలంలో సుమారు 50 ఎకరాలకు పైగా ఉన్న ఏకశిలా పై 800 ఏళ్ల క్రితమే కొండపై సీతారామచంద్రస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. రాతి స్తంభాలతో భక్తుల కోసం నిర్మించిన అన్నదాన సత్రం పూర్తిగా శిథిలమైపోయింది

సీతారాముల వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు.

పర్యాట కేంద్రంగా తీర్చిదిద్దాలి

వందల ఎకరాలు ఉన్న సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి నోచుకోలేకపోయింది. వందల ఎకరాలకు పైగా సాగు భూమి ఉన్న ఆలయ మాత్రం అభివృద్ధి కి ఆమడ దూరంలోనే ఉన్నది.ఆలయం పై ప్రత్యేక దృష్టి సారించి అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ ఆలయ అభివృద్ధికి కోసం నిధులు కేటాయించే విధంగా, అభివృద్ధికి తోడ్పాటు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆలయ అర్చకులు వేడుకుంటున్నారు.ఆలయ అభివృద్ధి చేసి నిత్యం ప్రజా ధారణ ఉండేటట్లు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని భక్తుల వినతి. దేవాలయ ఆవరణలో స్వామివారికి కళ్యాణ మండపం భక్తులకు సౌకర్యం 50 గదుల నిర్మాణం, 100 మరుగుదొడ్లు స్నానాలు చేసేందుకు పది గదులు, గుట్ట పైకి వాహనాలు రాకపోకలకు రెండు లైన్ల రహదారి, ఇరువైపులా లైట్లు పార్కు, అన్నదాన సత్రం గుట్ట దిగువన మినీ రిజర్వాయి తో పాటు పర్యాట కేంద్రంగా ఆలయాన్ని తీర్చిదిద్దాలి.





ఆలయానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి

ఆలయ అభివృద్ధి గురించి ఎవరు పట్టించుకోవడం లేదు బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధి కృషి చేస్తామని చెప్పినా జరగడం లేదు ఈ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి

డి.దేరం లక్ష్మణ్ శర్మ ఆలయ పూజారి